మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 12 సెప్టెంబరు 2024 పేజీలు 8

# నాగర్‌దొడ్డి గ్రామస్తులను ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం

**- నాగర్‌దొడ్డి ముంపు గ్రామాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**- ఆర్అండ్ సెంటర్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం : జిల్లా కలెక్టర్**



**ధరూర్ మేజర్ న్యూస్:** ధరూర్ మండల పరిధి లోని నాగర్ దొడ్డి గ్రామం ముంపుకు గురి కావడంతో జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మరియు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలిసి గ్రామాన్ని సందర్శించడం జరిగింది. గత వారం రోజులుగా భారీ వర్షం కురుస్తున్న నాగర్ దొడ్డి గ్రామంలో ఇండ్లలోకి నీళ్లు రావడం జరిగింది. ఇండ్లను కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడు తూ నాగర్‌దొడ్డి గ్రామం ఎన్నో ఏళ్లుగా ముంపు గ్రామానికి గురి కావడం జరిగింది. గతంలో నాగర్ దొడ్డి గ్రామంని ఏ నాయకుడు కూడా పట్టించుకున్న పాపాన పోలేదు. నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాతనే నాగర్ దొడ్డి గ్రామ ప్రజలకు ప్రభుత్వం నుండి రావాల్సిన స్టిప్పింగ్ చార్జలను ఇప్పియడం జరిగింది. గతంలో ఉన్న కలెక్టర్ సహకారంతో మంత్రి సహకారంతో నాగర్ దొడ్డి గ్రామం నూతన ఆర్ అండ్ ఆర్ సెంటర్ ను లో 250 పైగా కుటుంబాలకు పట్టాలను కూడా పంపిణీ చేయడం జరిగింది తెలిపారు. ఇంకా కొంతమందికి రాలేదు వారికి కూడా ప్రస్తుతం ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో స్టిప్పింగ్ చార్జలను త్వరగా ఇప్పియడం జరుగుతుంది. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ద్వారా ఇండ్లను కూడా కేటాయించడం జరుగుతుంది. మీరు చేసిన త్యాగం ఎన్నటికీ ఎప్పటికీ మరువలేనిది ప్రతి ఒక్కరిని కాపాడుకునే బాధ్యత నాది త్వరలోనే అందరికీ ఇండ్లను ఇప్పిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నాగర్ దొడ్డి గ్రామం ముంపుకు గురి కావడంతో గ్రామంలో ఎమ్మెల్యేతో కలిసి సందర్శించడం జరిగింది. చిన్నోనిపల్లిలో ఏ విధంగా ప్రత్యేక అధికారులను నిర్వహిస్తున్నాము అదేవిధంగా ఈ గ్రామంలో కూడా ప్రత్యేకమైన అధికారులను ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి ఒక్క బెనిఫిట్ ను అందించే విధంగా కృషి చేస్తామని తెలిపారు. అదేవిధంగా నాగర్‌దొడ్డి ఆర్అండ్ సెంటర్లో త్వరలోనే అన్ని మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రస్తుతం ముఖ్యంగా తాగునీరు సాగునీరు విద్యుత్తు రోడ్డు డ్రైనేజీ ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని విధాలుగా నూతన గ్రామం వలె తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వం తరపున కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, నాయకులు బషీర్, అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్భాగాంధీ విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ

**- జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ మండలంలోని నాగనూల్ కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పనితీరును, ఉపాధ్యాయుల బోధన గూర్చి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి క్లాస్‌రూమ్‌లోకి వెళ్లి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు.కేజీబీవీ లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకోరావాలని విద్యార్థులను కలెక్టర్ కోరారు. కేజీబీవీ పరిసర ప్రాంతాల్లో నీటి నిల్వతో జమ్ము, పిచ్చి మొక్కలు మొలవడం పాములు సంచరిస్తున్నాయని విద్యార్థినిలు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ విద్యార్థినిల తో కలసి కేజీబీవీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అందుకు కావలసిన మరమ్మత్తుల చర్యలను అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మరుగుదొడ్ల వినియోగానికి నీటి వసతి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రత్యేక అధికారిని ఆదేశించారు. వంటగదిని కలెక్టర్ పరిశీలించి వంట మనుషులతో మాట్లాడారు. విద్యార్థులకు వండిన ఆహార పదార్థాలు అత్యంత పరిశుభ్రంగా వండి వడ్డించాలని కలెక్టర్ వంట మనుషులకు ఆదేశించారు. ఇటీవలే పెంట్లవెల్లి కేజీబీవీలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వంట మనుషులను విధులనుంచి తొలగించిన విషయాన్ని కలెక్టర్ వంట మనుషుల దృష్టికి తెచ్చారు. విద్యార్థుల విద్యార్థులకు అందించే కూరగాయలు బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలని ప్రత్యేక అధికారి శోభారాణిని ఆదేశించారు. కేజీబీవీలో నెలకొన్నా సమస్యలను ప్రత్యేక అధికారిణి శోభారాణి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అవసరమైన మౌలిక పరిస్థితులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.



# ప్రజాపాలనలో మహిళలకు పెద్దపీట

**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**





**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీట వేస్తున్నామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు . పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీ లో ఇందిరా మహిళాశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సువర్ణ బ్యూటీ పార్లర్‌ను బుధవారం ఆయన ప్రారంభించి మహిళ సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలియజే శారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ళపై తాము నిలబడి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలో మహిళలకు అన్ని రకాల సంక్షేమాలు పథకాలు అందజేస్తూ, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, అదనపు జిల్లా కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, కమీషనర్ మహేశ్వర్ రెడ్డి, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, పాపారాయుడు, ఖాజా పాషా, లక్ష్మణ్ పాల్గొన్నారు. అనంతరం మహబూబ్ నగర్ పట్టణం లోని వెంకటేశ్వర కాలనీ లో ఇందిరా మహిళా శక్తి షాప్ ను ప్రారంభించి మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు మెరుగైనాయని, వాటిని అందిపుచ్చుకోవాలన్నారు.

# ప్రత్యేక నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

**- మహిళా సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- రూ. 36 కోట్లతో పెద్దమందడి బి.టి రోడ్డు నిర్మాణ పనులు**

**- వర్షాలకు ఇండ్లు కూల్పోయిన బాధితులకు ప్రభుత్వం తరపున ఆర్థిక సహాయం**

**- రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దు... ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం**

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి - లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** వనపర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులను తీసుకురానున్నట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. బుధవారం పెద్దమందడి మండల కేంద్రంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులు , ప్రజలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కంటే ముందు రాష్ట్రంలోని మహిళా సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తామని అందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. వనపర్తి నుంచి పెద్దమందడి వెళ్లే బి.టి రోడ్డు నిర్మాణానికి రూ.36 కోట్లు మంజూరు చేయించి త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఆయన అన్నారు. నియోజకవర్గంలో 10 సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కంటే రెండేళ్లలో అంతకుమించి అభివృద్ధిని చేయడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇటీవల భారీ వర్షాలకు నియోజకవర్గంలో దెబ్బతిన్న ఇండ్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.16500 అందిస్తుందని ఇప్పటికే అధికారులు లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేశారని , మిగిలిపోయిన వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతుకు రుణమాఫీ తప్పకుండా అవుతుందని, రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కావద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కె.రామకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రఘు ప్రసాద్, ఎంపీడీవో , తహసీల్దార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వీధి దీపాలలైట్లను వేయించిన అధికారులు

### - సూర్య ఎఫెక్ట్



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ మున్సిపాలిటీలోని వీధి దీపాల లైట్లు వెలిగించడంలో నిర్లక్ష్యం ఎందుకని బుధవారం రోజు సూర్య దినపత్రికలో వచ్చిన వార్తకు మున్సిపల్ అధికారులు పలక మండలి స్పందించి అలంపూర్ లోని న్యూ ఫ్లాట్స్ కాలనీలో అలంపూర్ లోని వివిధ కాలనీలలో స్తంభాలకు వీధిదీపాలను వేయించారు. గత కొన్ని రోజుల నుండి ఆయా కాలనీలలో స్తంభాలకు వీధి దీపాలు వెలగకపోవడంతో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడడంతో ప్రజల సమస్యలను తెలుసుకున్న సూర్య విలేకరి ఆయా కాలంలోని ఉన్న స్తంభాలను పరిశీలించి వాటిపై కథనం రాయడంతో మున్సిపల్ కమిషనర్, పాలకమండలి సభ్యులు, వెంటనే స్పందించి ఆయా కాలనీలలో స్తంభాలపై వెలుగని లైట్లను పరిశీలించి బుధవారం రోజు స్తంభాలకు నూతన విద్యుత్ దీపాలను వేయించి లైట్లను వెలిగించడంతో ప్రజలు సూర్య దినపత్రికకు, మున్సిపల్ కమిషనర్ ,పాలకమండలి సభ్యులకు, సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## నేటి నుండి జోగులాంబ రైల్వే హాల్టులో రైలు బంద్

**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** నేటి నుండి ఈ నెల 18వ తేదీ వరకు ఉండవెల్లి మండల పరిధిలోని జోగులాంబ రైల్వే హాల్టులో ప్యాసింజర్ మరియు ఎక్స్ప్రెస్ రైలు ఏవి కూడా నిలపరని రైల్వే స్టేషన్ మాస్టర్ సంపత్ కుమార్ తెలిపారు. రైల్వే స్టేషన్లో పలు అభివృద్ధి పనులు జరుగుతున్నందున పనులకు అంతరాయం కలవకుండా వారం రోజులపాటు రైళ్లను నిలపడం లేదని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. దూర ప్రాంతాలకు రైల్వే స్టేషన్ కు వచ్చే ప్రయాణికులు గమనించి రైల్వే అధికారులకు సహకరించాలని కోరారు. ఉండవెల్లి మండలం తోపాటు పరిసర మండల గ్రామస్తులకు విజ్ఞప్తి రేపు అనగా గురువారం నుండి ఈనెల 18వ తేదీ వరకు జోగులాంబ రైల్వే స్టేషన్ లో ప్యాసింజర్ మరియు ఎక్స్ప్రెస్ రైలు ఏవి కూడా నిలపరు. రైల్వేస్టేషన్లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా పనులకు అంతరాయం కలగకుండా వారం రోజుల పాటు రైళ్లను స్టేషన్లో నిలపరని అల్లంపూర్ స్టేషన్ మాస్టర్ సంపత్ కుమార్ తెలిపారు.కావున ప్రయాణికులు అలంపూర్ జోగులాంబ హాల్టుకు ప్రయాణికులు వారం రోజుల పాటు ఎవరూ రావద్దని ప్రయాణికులను స్టేషన్ మాస్టర్ కోరారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను పరామర్శించిన జర్నలిస్టులు



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో బుధవారం చిన్నచింతకుంట మండల జర్నలిస్టులు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ని ఆయన స్వగృహం దమగ్నాపూర్ గ్రామంలో చిన్నచింతకుంట మండల జర్నలిస్టు లు పరామర్శించారు ముందుగా స్వర్గీయ కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఎమ్మెల్యేను పరామర్శించిన వారిలో చిన్నచింతకుంట మండల జర్నలిస్టులు ప్రేమ్ కుమార్ సూర్య విలేఖరి అంజన్న వార్త విలేఖరి కాంతారావు సాక్షి విలేఖరి శ్రీనివాసులు ఆంధ్రప్రభ విలేఖరి శివకుమార్ మన తెలంగాణ విలేఖరి వట్టెం శివకుమార్ ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్ తదితరులు ఉన్నారు.

## రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు చివరి దశలో ఉన్న, ఎస్.హెచ్.ఓ గది, ఫిర్యాదుదారుల గది, పోలీస్ సిబంది విశ్రాంతి గదిని పరిశీలించి, పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు, ఫినిషింగ్ వర్కు వేగవంతంగా, త్వరగా పూర్తిచేయాలని, పోలీస్ స్టేషన్లో ఉపయోగించే ఫర్నిచర్ ఇతర స్టేషనరీ ని నాణ్యమైనవి ఉపయోగించాలని జిల్లా ఎస్పి యోగేష్ గౌతమ్ బుదవారం అధికారులకు సూచించారు. రూరల్ పోలీస్ స్టేషన్ ప్రజలకు త్వరలో సమర్ధవంతంగా సేవలు అందించడానికి నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. నారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై రాముడు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## శిథిల బడిలో విద్యార్థుల అవస్థలు - సూర్య కథనానికి స్పందించిన జిల్లా అధికారులు





**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మూడు తరగతిగదులు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. వర్షాల కారణంగా పాఠశాల గదుల్లో స్లాబ్ నుంచి పెచ్చులు ఊడిపడడంతో పాటు ఇనుప చువ్వలు తెలి నీరు కారుతోంది. భారీ వర్షాలకు తరగతి గదులు ఎప్పుడూ కూలిపోతుందోనని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నారు. దాదాపు 1 నుంచి 5 తరగతి వరకు 62 మంది విద్యార్థులు ఉండగా గదులు కూలిపోతోందన్న భయంతో చాలా మంది విద్యార్థులు పాఠశాలకు రావడం మానేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించే బియ్యం స్లాబ్ నుంచి నీరు కారుతూ తడిసిపోయాయి. విద్యార్థులకు పాఠశాల బయట ఉపాధ్యాయులు పాఠాలు బోధిస్తున్నారు.శిథిల గదులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు భయాందోళనలకు గురికావడంతో శనివారం శిథిల బడిలో అవస్థలు అని సూర్య నేటి దినపత్రికలో ప్రచురించడంతో జిల్లా అధికారులు, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని స్పందించి బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి శిథిలవస్థకు చేరిన తరగతి గదులను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కారిస్తామన్నారు. మెయిన్ రోడ్డు నుంచి పాఠశాల ఆవరణలోకి వర్షపు నీరు రాకుండా మొరం, మట్టి వెయించాలని, శిథిల గదులకు స్లాబ్,ఇతర సంబంధించి, వసతుల కల్పనకు ఏఈ ద్వారా పూర్తిగా ఎస్టిమెట్ వెయించి వివరాలు పంపించాలని ట్రైనీ కలెక్టర్ ఎంపీడీవో జానయ్యకు ఆదేశించారు. భారీ వర్షాలు కురిస్తే తాత్కాలికంగా రైతువేదిక భవనాన్ని ఉపయోగించుకోవాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఎంపీడీవో కు ట్రైనీ కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో జానయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాయప్ప, సిఆర్పి అమిన్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వీధుల గుండా నిలిచిన నీటిని వెంటనే తొలగిస్తాం : ఎంపీడీవో రమణారావు



**చిన్నంబావి మేజర్ :** మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో అధిక వర్షాల కారణంగా చుట్టు పంట పొలాల నీళ్లు గ్రామంలోకి చేరి వీధులని అపరిశుభ్రంగా తయారయ్యాయని మురుగునీటిని తొలగించి వ్యాధులు ప్రబలకుండా గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని గ్రామస్తులు కోరిక మేరకు బుధవారం మండలం ఎంపీడీవో రమణారావు, ఎంపీ ఓ రామస్వామి గ్రామంలోని పలు వీధులను పరిశీలించారు. విధుల గుండా నిలిచిన వర్షపు నీటిని, పంట పొలాల నుంచి వచ్చే నీటిని పాటు కాలువ ద్వారా గ్రామంలోకి రాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి నివేదిస్తామని ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, అలాగే దోమల పాగింగ్ సైతం చేయిస్తామని ఎంపీడీవో అన్నారు. గ్రామంలో వీధుల గుండా నిలిచిన నీటిని వెంటనే తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ రావు ఎంపీడీవోకు సూచించారు.. దీంతో స్పందించిన అధికారులు రెండు మూడు రోజులలో గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం పాఠశాలను సందర్శించి పరిశుభ్రత గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ధర్మేందర్, పురేందర్, గంగాధర్, సురేష్ శివ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తమ గ్రామ అభివృద్ధికి సహకరించండి : ఎమ్మెల్యేను కలిసిన తిరుమలాపూర్ నాయకులు



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం హైదరాబాదులోని తన నివాసంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి పలు అభివృద్ధి పనుల గురించి విన్నవించారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు,సీసీ రోడ్లు, పశువుల దవాఖాన, వెటర్నరీ, హైస్కూల్ కాంపౌండ్ వాల్, ఆర్టీసీ బస్సు, మహిళా సమాఖ్య భవనము, ముస్లిం సోదరులకు స్మశాన వాటిక కాంపౌండ్ వాల్ గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డిని కలిసి వివరించినట్లు తిర్మలాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ వైస్ జనరల్ సెక్రెటరీ చుక్క నరసింహులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే సత్యనారాయణ గౌడ్, ఉపాధ్యక్షులు లింగం, మాజీ ఉపసర్పంచ్ రాజు, మాజీ వార్డు సభ్యులు మేకల శ్రీనివాస్, పి చంద్రయ్య, ఆంజనేయులు, రహమద్ బాషా, గోపాల్, యువ నాయకుడు పోలేపల్లి నరేష్ తదితరులు ఉన్నారు.

## జిరాక్స్ తీయుటకు జిరాక్స్ యజమానులకు నుండి టెండర్ ఆహ్వానం

**నారాయణపేట మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతి 2024 సాధారణ ఎన్నికలు నారాయణపేట జిల్లాలోని 280 గ్రామ పంచాయితీలకు సంబంధించి ఫోటో ఎలెక్ట్రో రోల్స్ , ఎ 4 సైజ్ పేపర్ ప్రింటింగ్ మరియు జిరాక్స్ తీయుటకు అనుభవము కలిగిన అర్హులైన జిరాక్స్ యజమానుల నుండిక జిల్లా లెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి టెండర్ కు ఆహ్వానం పలికారు. నేటి నుండి రేపు మధ్యాహ్నం 3.00 వరకు జిల్లా పంచాయితి అధికారి కార్యాలయము , నారాయణపేట్ నందు సీల్డ్ కవర్ ప్రైజ్ కొటేషన్స్ సమర్పించాలని రేపు సాయంత్రం 4.00 గం.లకు అదనపు కలెక్టరు సమక్షములో సీల్డ్ కవర్ ప్రైజ్ కొటేషన్స్ తెరవబడునని తెలియజేశారు. మిగతా వివరములకు కోసం మొబైల్ నెంబరు 6302422184 సంప్రదించగలరని జిల్లా పంచాయతీ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

## ముగిసిన దివ్యాంగుల సహాయ ఉపకరణాల కోసం లబ్దిదారుల ఎంపిక నమోదు శిబిరాలు

### - జిల్లా సంక్షేమ అధికారిణి ఎం.జయ



**నారాయణపేట మేజర్ న్యూస్:** మహిళ,శిశు ,దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ నారాయణపేట జిల్లా ఆద్వర్యంలో దివ్యాంగుల సహాయ ఉపకారణల కొరకు ఈనెల 09,10,11 తేదీలలో అలింకో వారిచే దివ్యాంగుల ఉపకరణాల లబ్దిదారుల ఎంపిక మరియు నమోదు శిబిరం జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. జిల్లా వ్యప్తంగా నర్వ మండలంలో 74 మంది, కోస్గి యందు 40మంది , సిడిపిఓ ఆఫీసు నారాయణపేట మినీ స్టేడియంలో 94 మంది దివ్యాంగులు హాజరైనట్లు జిల్లా సంక్షేమ అధికారి జయ ఒక ప్రకటనలో తెలిపారు. హాజరు వారు గత మూడు సంవత్సరాల లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ద్వారా లబ్ది పొందిన దివ్యాంగులు అర్హులు కారని ఈ శిబిరం ద్వారా అర్హులైన దివ్యాంగులను గుర్తించడం మాత్రమే జరుగుతుందని గుర్తించిన అర్హులకు మరొక శిబిరం ద్వారా ముందుగా తెలియజేసి , సహాయ ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుందని అన్నారు.

## గిరిజన గురుకుల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆర్‌సిఓ



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలం మన్ననూర్ లోని గిరిజన బాలుర గురుకుల పాఠశాల/ కళాశాలను మహబూబ్నగర్ రీజినల్ అధికారి పిఎస్ కళ్యాణి బుధవారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ భవనాలను పరిశీలించారు. వర్షాలకు దెబ్బతిన్న పురాతన భవనాలను పరిశీలించారు. ఉపాధ్యాయులకు సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల రక్షణ విషయమై తగు సూచనలు ఇచ్చారు. డార్మెంటరీ లోనే విద్యార్థులకు తరగతి గదులను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుత వాతావరణ రిత్యా విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య పరిస్థితులు రాకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గోవర్ధన్ విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గణనాయతుల శోభాయాత్రకు సర్వం సిద్ధం



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలో వివిధ సంఘాల, స్వచ్ఛంద సంస్థల, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుల శోభాయాత్రకు బుధవారం సాయంత్రం 6 గంటలకు సర్వం సిద్ధం చేశారు. గణనాథుల నిమజ్జన శోభాయాత్ర నిర్వహించడం జరుగుతుందని పట్టణంలోని ఓం చౌరస్తా నందు విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో వినాయకులకు స్వాగత వేదికను ఏర్పాటు చేసినట్లు విశ్వహిందూ పరిషత్ నేతలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ బంధువులందరు భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆ విఘ్నేశ్వరుని కృపకు పాత్రులు కావలెనని సోదరంగా పరిషత్ కమిటీ ఆహ్వానించింది. ఈ సందర్భంగా పట్టణ అడ్మినిస్ట్రేటివ్ అధికారిక వినతిపత్రం సమర్పించింది.

## స్త్రీల ఆరోగ్యసమస్య పరిష్కారాలపై అవగాహన



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఎం.వి.ఎస్. ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కలాశాలలో బుధవారం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థినులకు స్త్రీ సంబంధిత ఆరోగ్య సమస్యలు పరిష్కార మార్గాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. టీనా సంతాన సాఫల్య కేంద్రం నిర్వహిస్తున్న డాక్టర్ నితీష ప్రస్తుతం మహిళలు ఎక్కువగా ఎదుర్కొంటున్న పిసిఒడి, సంతానలేమి, నెలసరి సమస్యలు మొదలగు అనేక అంశాలను అలవోకగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కలాశాల ప్రిన్సిపల్ డా.పద్మావతి పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిలా సాధికారిత సెల్ కన్వీనర్ డా. సరితా రాణి, డా. కె.సుభాషిని, డా.విద్యారాణి, డా.ఎన్. సుభాశిని,డా. స్వప్న, డా. స్వరూప, డా.మంజుల, డా.ఉమా,పి. భీమేశ్వరి మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## పరిశోధకురాలు దుగ్గి గాయత్రికి పిహెచ్.డి పట్టా



**పాలమూరు మేజర్ న్యూస్ :** జిల్లాకు చెందిన పరిశోధకురాలు దుగ్గి గాయత్రికి పిహెచ్.డి పరిశోధన పట్టా లభించింది. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఓరియంటల్ లాంగ్వేజెస్ విభాగంలోని తెలుగు శాఖలో "పాలమూరు జిల్లా బాలసాహిత్యం- పరిశీలన " అనే అంశంపై డా. హెచ్.కిషన్ పర్యవేక్షణలో, తెలంగాణ సారస్వత పరిషత్ ప్రధానాచార్యులు డా.సిల్మా నాయక్ మార్గదర్శక త్వంలో గాయత్రి పిహెచ్.డిని పూర్తి చేశారు. దుగ్గి గాయత్రికి పిహెచ్. డి పరిశోధన పట్టా లభించడం పట్ల పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని డిడబ్ల్యూ అధికారిని రాజేశ్వరి తెలిపారు. పోషణ మాసం ప్రోగ్రాంలో భాగంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వెంకట్రాములుతో కలిసి హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనీమియా, ఈ సీజన్ లో దొరికే ఆకుకూరల గురించి వివరించారు, ప్రతి ఒక్కరూ పోషకాహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, అనంతరం సిడిపిఓ భాగ్యమ్మ మాట్లాడుతూ పుట్టబోయే బిడ్డకు గర్భంలో ఉండంగా మూడు నెలల నుండి సరైన ఆహారం తీసుకుంటే పిల్లలు ఆరోగ్యవంతంగా జన్మిస్తారని సూచించారు, ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు పద్మావతి, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తదితరులు ఉన్నారు.

## గణనాధునికి భక్తిశ్రద్ధలతో పూజలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** కుసుమూర్తి గ్రామంలో ప్రతిష్టించిన గజాననుడికి ఐదవరోజుబుధవారం అర్చకుల మంత్రోచ్చారణ మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, ఆరాధన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. నైవేద్యాలు, ఫలాలు సమర్పించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండాలని గణనాధస్వామికి గ్రామస్తులు మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. బసవలింగయ్య స్వామి ,మాజీ సర్పంచ్ రేణుక మోనేష్, మహాదేవప్ప, మారెప్ప, దేవేంద్రప్ప, మల్లప్ప గౌడ, నర్సింగా, శేఖర్, శరణప్ప, అంజయ్య, మల్లప్ప, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యం : ట్రైనీ కలెక్టర్ గరీమ నూరుల్లా



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సబ్ జూనియర్స్ కోకో జిల్లా స్థాయి బాలబాలికల ఎంపికలకు అధ్యక్షత వహించిన పాఠశాల జిహెచ్ యం వెంకటయ్య ఆధ్వర్యంలో , ముఖ్య అతిథిగా జిల్లా ఐఏయస్ ట్రైనీ కలెక్టర్ గరీమ నూరుల్లా ,జిల్లా డీఈవో మహ్మద్ అబ్దుల్ గని ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించి, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, ఉద్యోగాలలో రెండు శాతం స్పోర్ట్స్ కోటాలో సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, క్రీడల వలన సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని సమాజంలో గౌరవం ఉంటుందని, క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో రాణించి జాతీయస్థాయికేదగాలని ట్రైనీ కలెక్టర్ తెలిపారు .కర్ని పాఠశాల విద్యార్థులు కే లో ఇండియా సౌత్ జోన్ జాతీయస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన మల్లేశ్వరి ,చైత్ర , హారిక బాలికలను, అందుకు కృషిచేసిన పిడిబి. రూపను జిహెచ్ యం వెంకటయ్యను ట్రేని కలెక్టర్ సన్మానించి, అభినందించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ ఖో ఖో క్రీడలను మారుమూల గ్రామమైన కర్ని పాఠశాలలో నిర్వహించడం అభినందనీయమని ట్రైనీ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కోకో క్రీడల నిర్వహణ కార్యదర్శి పిడి .రూప, జిల్లాసైకిలింగ్ ప్రధాన కార్యదర్శి బి .గోపాలం, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, వెంకటేష్ శెట్టి ,పీడీలు రమేష్, వెంకటేష్ చక్రవర్తి ,భాస్కర్, బి. పుష్ప, రఘు ,యాదమ్మ ,మంజుల క్రీడాకారులు గ్రామస్తులు పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పుకు నిరసనగా వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఏవోచంద్రశేఖర్‌కు వినతి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** యస్. సి మరియు యస్. టి వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా నాగర్ కర్నూల్ కలెక్టర్ కార్యాలయంలో ఏవో చంద్రశేఖర్ కువినతి పత్రం ఇవ్వడం జరిగింది. మాల మహానాడు. రాష్ట్రకార్యదర్శి చింతసత్తి మాట్లాడుతూ తేది 01.08.2024 ఎస్సీ, ఎస్టీ కులాలను వర్గీకరణ చేయుటకు రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 పరిగణలోకి తీసుకోకుండా %ూజ% వర్గీకరణ పై గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మరియు సూచనలను అన్ని రాష్ట్రాలలో మెజారిటీ దళితులు, గిరిజనులు పార్లమెంటు సభ్యులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాలు, రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ, సమాజ్వాది పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, సమతా సైనిక్ దళ్ వ్యతిరేకిస్తున్నారు. అంతే కాకుండా ఇది పూర్తిగా %ూజ,ూ% లను రాజకీయ అధికారం కు దూరం చేసే ఉద్దేశంతో ఉన్నది. అందువల్లనే ఈ తీర్పు పై దేశ వ్యాపితంగా ఆందోళనలు జరుగుచున్నవి. కాబట్టి సుప్రీంకోర్టు తీర్పు ను పునః పరిశీలించి ఇట్టి తీర్పును వాపసు తీసుకోవాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సామ మహేష్ జిల్లా ప్రచార కార్యదర్శి కూన నిరంజన్ జిల్లా డీలర్ చంద్రయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ సంకి కురుమయ్య చింతపల్లి కురుమయ్య మొట్ట కురుమయ్య రామ్ చందర్ బాలస్వామి వెనుపోతుల మైబు ఈశ్వర్ మల్లేష్ చెన్నయ్య తుమ్మ చరణ్ శ్రీకాంత్ అరుణ్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసును ఎత్తివేయాలని ఎస్సైకి వినతి పత్రం అందజేత

### - జిల్లా ముదిరాజ్ సంఘం డిమాండ్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండలంలోని గడి మున్ కన్ పల్లి గ్రామ మాజి సర్పంచ్ జి, సుభాష్ పైన పెట్టిన అక్రమ కేసు ను వెంటనే ఎత్తి వేయాలి అని నారాయణపేట్ జిల్లా ముదిరాజ్ సంఘము డిమాండ్ చేసింది, బుధవారం మండలకేంద్రంలో ముదిరాజ్ నాయకులు ఇండ్ల ఓంప్రకాష్ గృహంలో నిర్వహించిన సమావేశంలో మండలం ముదిరాజ్ అధ్యక్షులు లింగారెడ్డి పల్లి మొగులప్ప అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు సరాఫ్ నాగరాజు పుట్టి ఈదప్ప లు మాట్లాడుతూ గడి మున్ కన్ పల్లి గ్రామం లో జరిగి న గొడవ కు సుభాష్ ఎలాంటి సంబంధం లేదు, గొడవ జరిగినప్పుడు సుభాష్ గ్రామం లోనే లేడు, కాబట్టి తప్పుడు పిర్యాదు తో స్థానిక ఎస్సై కేసు నమోదు చేయడం తప్పు అన్నారు ఇలా వాస్తవాలు తెలుసుకోకుండా అక్రమ కేసులు పెట్టడం హేయమైన చర్య అన్నారు కాబట్టి వెంటనే సుభాష్ మీద పెట్టిన అక్రమ కేసు ను ఎత్తి వేయాలనీ వారు కోరారు, అదే విధంగా మిగిత ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ స్థానిక పోలీసులు అక్రమంగా ముదిరాజ్ ల పై తప్పుడు కేసు లతో వేదిస్తే సహించేది లేదని, తప్పుడు పిర్యాదు ఆధారంగా వేదించడం తగదని ఆగ్రహం వ్యక్తం చేశారు, తప్పడు కేసు ను ఎత్తి వెయకుంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమానికి కూడా వెనకడం అని మలిరెడ్డి పల్లి మాజి సర్పంచ్ మాణిక్యప్ప ఈ సందర్బంగా తెలిపారు. కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొనం గేరి హన్మంతు, యల్ఐసి లక్ష్మన్ నీలి మాణిక్యప్ప, బాప న్ పల్లి తిప్పన్న,ఉలిగుండం తిరుపతి, ముదిరాజ్ యువ నాయకులు వన్నడ చంద్రకాంత్, నర్సిములు, వెంకటప్ప, చర్ల శ్రీనివాస్, క్యాతన్ పల్లి వెంకటి, నీలి బాలరాజ్, నీలి వెంకట్రాములు, కాన్ కుర్తి శివకుమార్ వత్తుగుండ్ల ఆర్.నరసింహ పాల్గొన్నారు, పోలీస్ స్టేషన్ చేరుకొని స్థానిక ఎస్సై రాజు కు తక్షణమే అక్రమంగా కేసును ఎత్తివేయాలని వినతి పత్రం అందజేశారు, పార్టీలకు అతీతంగా మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రజలు, ముదిరాజ్ నాయకులు అందరు ఈ తప్పడు కేసును తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా.స్వరాజ్య లక్ష్మీ



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గగ్గలపల్లి సబ్ సెంటర్లో నిర్వహిస్తున్న వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కార్యకర్తలు తమ పరిధిలోనీ వ్యాక్సిన్ డ్యూ లిస్ట్ లో ఉన్న ప్రతి ఒక్క చిన్నారిని వాక్సిన్ సెంటర్ కు తీసుకొచ్చి వాక్సిన్ వేయించాలని సూచించారు. వాక్సిన్ వేయించిన చిన్నారులందరి వివరాలను ఎప్పటికప్పుడు యూ విన్ ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి ఆశా కార్యకర్త తమ ఏరియాలో ప్రతి రోజూ కనీసం యాభై ఇండ్లల్లో ఫీవర్ సర్వే నిర్వహించాలని, రోజువారీగా తమ ప్రాంతాలలో నమోదు అవుతున్న జ్వర పిడుతుల వివరాలను అందచేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉంటూ మీ ప్రాంతంలోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. రవి కుమార్ నాయక్, జిల్లా వాక్సిన్ స్టోర్స్ మేనేజర్ కుమార్, పర్యవేక్షణా అధికారి ఫసియోద్దీన్, ఏ.ఎన్.ఎమ్. వనజ , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి సేవలను సద్వినియోగపర్చుకోవాలి : ఐసిడిఎస్ సీడిపిఓ దమయంతి



**లింగాల,మేజర్ న్యూస్:** మహిళల్లో చైతన్య పరచడంతో పాటు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికల ఆరోగ్య పరిరక్షణ, చిన్నారుల శారీరక ఎదుగుదల మానసిక వికాసం కోసం పనిచేస్తున్న అంగన్వాడి సేవలను సద్వినియోగ పర్చుకోవాలని ఐసిడిఎస్ బల్మూర్ ప్రాజెక్టు సిడిపిఓ దమయంతి అన్నారు. లింగాల మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో బుదవారం పోషణ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లడుతూ అంగన్వాడి నుంచి ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగ ఉంటారని అన్నారు. బాలింతలు పుట్టిన బిడ్డకు పాలు ఇవ్వాలని, క్రమం తప్పకుండా పిల్లల బరువు చూసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు చేయరాదని. వచ్చే నష్టాల గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో ఉన్న 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలు తప్పని సరిగా అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. పోషక మాసంలో వివిధ రకాల కూరగాయలతో ఏర్పాటు చేసిన స్టార్ నీ తిలకించి వాటి గురించి గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ సుదీర్ గౌడ్, అంగన్వాడి సూపర్ వైజర్ గిరిజ, అంగన్వాడి టీచర్స్ పుష్ప లత. కోనేర్ సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, ఆశ కార్యకర్త మహేశ్వరి,వసంత, వెంకటస్వామి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
12 సెప్టెంబరు 2024

## పోషకా ఆహారం తీసుకుంటే ఆరోగ్యం : ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి



**లింగాల, మేజర్ న్యూస్:** పోషక ఆహార విలువలతో కూడిన సమతుల్యమైన భోజనం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని మగ్దూంపూర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ అభియాన్ లో భాగంగా పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గర్భిణీలు,బాలింతలు,కిషోర బాలికలు, చిన్నారులు, మహిళలు తీసుకోవలసిన పౌష్టికాహారం గూర్చి అవగాహన కల్పిస్తూ పోషకాహార ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించి, పోషక ప్రతిజ్ఞ చేయించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ మహిళలు ప్రతినిత్యం చిరుధాన్యాలు, పోషక విలువైన కూరగాయలు,ఆకుకూరలు, గుడ్లు, మాంసకృత్తులు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో పోషక మాసం సందర్భంగా ప్రతిరోజూ ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో ప్రత్యేక మండపంలో ప్రతిష్టించిన వినాయకుడి విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బాలీశ్వరమ్మ, ఆశ కార్యకర్త ప్రభావతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాన్ని వెలికి తీయడానికి వ్యాసరచన పోటీలు దోహదం : గెజిటెడ్ హెడ్మాస్టర్ బషీర్ అహ్మద్



**లింగాల, మేజర్ న్యూస్:** విద్యార్థులలో దాగి వున్న నైపుణ్యాన్ని వెలికితీయడానికి వ్యాసరచన పోటీలు దోహదపడతాయని గెజిటెడ్ హెడ్మాస్టర్ బషీర్ అహ్మద్ అన్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శ్రీ సత్యసాయి సేవా సంస్థ తెలంగాణ శాఖ బుధవారం లింగాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల, డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వను న్నట్లు నిర్వహకులు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన ప్రథమ విజేతకు స్వర్ణ పథకం అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల భాగస్వాములను చేయడానికి కోటి మొక్కలు నాటడంలో భాగంగా విద్యార్థులందరికీ మొక్కలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గెజిటెడ్ హెడ్మాస్టారు బషీర్ అహ్మద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని 99 సర్వే నెంబర్‌లో గల చెరువు వద్ద ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పరిశీలించారు. ఘటనలు జరగకుండా పట్టిష్టమైన చర్యలు చేపట్టాలని పోలీస్, మున్సిపల్ అధికారులకు సూచించారు, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, ఎజాస్, రామ్ రెడ్డి, హనుమ నాయక్, బాలు నాయక్, సంతు యాదవ్, రమకాంత్ రెడ్డి, దామోదర్ గౌడ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## గణేష్ నిమజ్జనం జరిపిన జిల్లా పోలీసులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం మూడు రోజులపాటు విశేషంగా పూజలు అందుకొని మంగళవారం రాత్రి నిమజ్జనానికి తరలించిన సందర్భంగా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, జిల్లా పోలీసులు ఘనంగా పూజలు నిర్వహించి గణేష్ విగ్రహాన్ని నిమజ్జనానికి తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రియాజ్, నారాయణపేట జిల్లా ఉత్సవ కమిటీ సభ్యులు రఘురామయ్య గౌడ్, నరసింహులు, ప్రవీణ్, రఘువీర్ యాదవ్, శ్రవణ్, జిల్లా పోలీసులు ఆర్ఐ నరసింహ, ఎస్ఐ వెంకటేశ్వర్లు, జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అమరుల సేవలు మరువలేనివి : కలెక్టర్ విజయేందిర బోయి





**పాలమూరు మేజర్‌న్యూస్:** అటవీ సంపద పరిరక్షణ కోసం పని చేస్తూ అమరులైన అటవీ అధికారులు, సిబ్బంది సేవలు మరువలేనివని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో అటవీ అమరవీరుల స్థూపం వద్ద స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డితో కలిసి పుష్పగుచ్చాల నుంచి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అటవీ సంరక్షణలో రాష్ట్రవ్యాప్తంగా 23 మంది అటవీ అధికారులు, సిబ్బంది అమరులయ్యారని తెలిపారు. కలప, అక్రమ రవాణా జరగకుండా నిరోధించే క్రమంలో వారు ప్రాణాలు అర్పించారని వివరించారు. జిల్లాలో అటవీ శాతం తక్కువ ఉన్నందున ప్రతి ఒక్కరూ చెట్లను విరివిగా నాటాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అటవీ అమరవీరులను స్మరిస్తూ, అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందనన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలనన్నారు. అడవులను నమ్ముకొని బతుకుతున్న చెంచులు, లంబాడ జీవనోపాధికి ఎటువంటి భంగం కలగాకుండా చూడాలన్నారు. ముందు తరాలభవిష్యత్తు ను,ప్రత్యేకించి విద్యార్థిని విద్యార్థులకు, యువతకు అర్థమయ్యేలా అటవీ శాఖ తరపున ప్రచారం నిర్వహించాలన్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవడం తో పాటు, అక్రమ కట్టడాలను కూల్చివేయడం జరుగుతుందని, అలాగే అటవీ సంపద కాపాడుకునే విషయంలో ఎవరైన అడ్డు వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు , జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీకోదండ రాముని భూమికి శాశ్వత పరిష్కారం కావాలి




**అమ్రాబాద్ మేజర్‌న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలో ఉన్న శ్రీ శ్రీ కోదండ రామ స్వామి ఆలయ భూమి సర్వేనెంబర్1330 విస్తీర్ణం 15 ఎకరాల 22 గుంటల భూమి కలదు ఈ భూమిని త్వరగా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని అమ్రాబాద్ మండల విశ్వహిందూ పరిషత్ కోశాధికారి గోలి శ్రీకాంత్ నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో ఉన్న కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సహాయ సంచాలకులు మరియు భూమి కొలతల రికార్డు కార్యాలయం కు వెళ్లి ఏ డీ తో మాట్లాడడం జరిగింది ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన ఏ డీ అతి త్వరలో సర్వే నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది కానీ పై విషయంలో 21-8-2024 రోజు దేవాదాయ శాఖ నుండి కూడా ఒక లేఖను జిల్లా మరియు అమ్రాబాద్ ఎమ్మార్వో కార్యాలయంకు పంపివ్వడం జరిగింది కానీ అమ్రాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో స్పందన లేకపోవడంతో జిల్లా కార్యాలయంకు వెళ్లి పై విషయంపై అధికారులతో చర్చించడం జరిగింది ఈ విషయంపై త్వరితగతిన సర్వే చేసి హద్దులు ఏర్పాటు చెయ్యని యెడల విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నోముల శంకర్ గౌడ్ గోలి రాజు, బొడ్డుపల్లి శ్రీనివాస్ ఎలిజాల చంద్రయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## జాతీయ స్థాయి క్రీడల్లోనూ అద్భుతంగా రాణించాలి : ట్రైనీ కలెక్టర్ గరిమ నురుల్లా



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కర్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన బాలికలు మల్లీశ్వరి, జైత్ర, హారికలు జాతీయ స్థాయి రోడ్డు స్పీడ్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక కావడం గర్వకారణం అని, ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయ స్థాయి క్రీడల్లోనూ విశేషంగా రాణించి కర్ని గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని నారాయణపేట ట్రైనీ కలెక్టర్ గరీమ నురుల్లా ఆకాంక్షించారు. ఇటీవల జరిగిన రోడ్డు స్పీడ్ సైక్లింగ్ సౌత్ జోన్ పోటీల్లో అసమాన క్రీడా ప్రతిభను ప్రదర్శించి జాతీయస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాలకు వచ్చిన ట్రైనీ కలెక్టర్ గరిమా నురుల్లా ముగ్గురు బాలికలను శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. మక్తల్ ప్రాంతం నుంచి క్రీడల్లో బాలబాలికలు విశేషంగా రాణిస్తున్నట్లు ఇక్కడి వాతావరణాన్ని చూస్తే స్పష్టంగా కనిపిస్తున్నదని ఆమె అన్నారు. బాల్యం నుంచే చదువుతో పాటు క్రీడల్లోనూ విశేషంగా రాణించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. నిరంతర సాధనకు పట్టు వదలని సంకల్పం తోడైతే జాతీయ స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు రావడం అసాధ్యం కాదని ట్రైనీ కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్, జిహెచ్ఎం వెంకటయ్య గౌడ్, విశ్రాంత పిఈటి బి.గోపాలం, పిడి బి. రూప, ఉపాధ్యాయులు ఎల్లప్ప, నరేష్, మీరా, తిరుమల, మాజీ యంపిటిసి చిన్న రంగప్ప మాజీ ఉప సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వైఆర్జీ కేర్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వైఆర్జీ కేర్ స్వచ్ఛంధ సంస్థ లింక్ వర్కర్ స్కీం ప్రోగ్రాం ద్వారా బుధవారం వనపర్తి జిల్లా, మండలం పెద్దగూడెం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ,9వ,10వ తరగతి విద్యార్థులకు హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డీఆర్‌పి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ఐవి నాలుగు రకాలుగా సోకుతుందని కలుషితమైన సూది సిరంజీలను వాడరాదని, హెచ్ఐవి సోకిన వ్యక్తి నుండి రక్తం తీసుకోరాదని, హెచ్ఐవి సోకిన వ్యక్తులతో లైంగిక సంబంధం పెట్టుకోరాదని, తప్పనిసరి అయితే కండోమ్ వాడాలని, ఒకవేళ తల్లికి హెచ్ఐవి సోకినట్లయితే ఖచ్చితంగా ఆసుపత్రిలో కాన్పు చేయించుకోవాలని, తద్వారా పుట్టబోయే బిడ్డకు హెచ్ఐవి రాకుండా నివారించవచ్చని తెలిపారు. క్షయ వ్యాధి పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ రక్త పరీక్షలు చేయించుకొని హెచ్ఐవి ఉన్నదో లేదో తెలుసుకోవాలని, హెచ్ఐవి సోకిన ఎవ్వరు కూడా భయపడరాదని, మందుల ద్వారా జీవిత కాలాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగస్వామి, ఉపాధ్యాయులు రాధిక, రవీందర్ రెడ్డి, శేఖర్, రాములు, వైఆర్జీ కేర్ సంస్థ సీఎల్ డబ్ల్యూ ఆలిబాబు, 100 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కిషోర్ బాలికలకు అవగాహన కల్పించాలి - జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** 14 నుండి 18 సంవత్సరాల వయస్సు గల కిషోర్ బాలికలకు ఆరోగ్యం, భద్రత, సాధికారతపై అవగాహన కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సిడిపిఓలు, ఏపీఎంలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, వైద్య శాఖ, సఖి సెంటర్ సిబ్బందికి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ నర్సింగరావు మాట్లాడుతూ, జిల్లాలో విద్య ఆరోగ్యం భద్రత విషయాలలో కిశోర బాలికలు సామాజికపరంగా చాలా వెనుకబడి ఉన్నారని, వారిని అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిబ్బంది అందరూ నిబద్ధతతో పనిచేసి గ్రామాలలోని కిశోర బాలికలకు చదువు పట్ల ఆసక్తి కల్పించాలని, ఉన్నత చదువులకు ప్రోత్సహించాలని, బాల్య వివాహాలను అరికట్టే విధంగా, సామాజికంగా ఆర్థికంగా బలోపేతం అవ్వడానికి చైతన్యవంతులు చేయాలన్నారు. ఇందుకుగాను గ్రామాలలో కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలని సూచించారు. సంబంధిత సిబ్బందికి ట్రైనర్ లచే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బి డబ్ల్యు ఓ సుధారాణి, జిల్లా వైద్యాధికారి సిద్ధప్ప, అడిషనల్ డిఆర్డిఓ నరసింహులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిగా మారిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి టౌన్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు పాఠాలు బోధించి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఉపాధ్యాయుడిగా అవతారం ఎత్తారు. బుధవారం జిల్లా పరిషత్ బాలికల పాఠశాలను సందర్శించి ఆవరణం అంతా కలియ తిరిగి అనంతరం విద్యార్థులకు ప్రేరణ కలిగేలా ఉపాధ్యాయునిగా వ్యవహరించి తెలుగు వర్ణమాలతో పాటు గణితంలోని పలు అంశాలను విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భావి జీవితంలో భావి భారత పౌరులుగా ఎదగడానికి ప్రాథమిక విద్య సమయంలో నేర్చుకున్న అంశాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. అలాగే సైబర్ క్రైమ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షి టీమ్ మొక్క ప్రత్యేకతలు విద్యార్థులకు తెలిపారు. జిల్లా ఎస్పీ బోధన విధానాన్ని చూసి చిన్నారులు అబ్బురపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఉమాదేవి, వనపర్తి సిఐ నాగభూషణం, టౌన్ ఎస్సై జయన్న, టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల మౌలిక వసతులపై ప్రతిపాదనలు ఇవ్వాలి

### - అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అంగన్వాడి కేంద్రాలకు తక్షణం అవసరం ఉన్న మౌలిక వసతులపై ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ సుపర్వైజర్లను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సి.డి.పి. ఒ లు, సుపర్వైజర్లతో సమీక్ష నిర్వహించారు.అంగన్వాడి భవనాల స్థితిగతులు, వాటికి తక్షణం కావల్సిన మౌలిక సదుపాయాల పై ఒక్కో ప్రాజెక్టు వారీగా సమీక్ష నిర్వహించారు. స్వంత భవనాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం తప్పనిసరిగా ఉండేవిధంగా చూడాలన్నారు. ఆయా అంగన్వాడి భవనాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు మరుగు దొడ్లు, తాగు నీటి కొళాయి, కిచెన్ ప్లాట్ ఫారం, ఫ్లోరింగ్, ప్రహరీ గోడ, ఇతరత్రా మరమ్మతు పనుల అవసరాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా సి.డి పి. ఓ లను సూచించారు. సి.డి.పి. ఒ లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాల కోసం ఆర్థిక సహాయం



**గోపాలపేట మెజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నా నూరు గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్న ఉద్దేశంతో తన వంతు ఆర్థిక సహాయం కింద గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిరుమల్లు యాదవ్ పదివేల రూపాయలను పోలీసులకు అందజేశారు ఈ సందర్భంగా ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ ఒక సీసీ కెమెరా నూరు మంది పోలీసులతో సమానమని సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు తొందరగా గుర్తించ వచ్చు ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జీఎంఆర్‌ను పరామర్శించిన అజ్జకోల్ కాంగ్రెస్ నాయకులు



**మదనాపురం, మేజర్ న్యూస్:** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) తండ్రి, పెద్దలు కీ"శే జి. కృష్ణారెడ్డి ఇటీవల మరణించడంతో బుధవారం అజ్జకొల్లు మాజీ సర్పంచ్ బ్రహ్మమ్మ సత్యం, మోహన్ రెడ్డి, రాములుగౌడ్, నారాయణ, పరశురాం రెడ్డి, బ్రహ్మయ్య చారిలు ఎమ్మెల్యే జి.యం.ఆర్‌ను వారి నివాసంలో పరామర్శించి, స్వర్గీయ కృష్ణా రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.

# మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటా

### - ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంటా కవితాదేవి





**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులను సమకూర్చే విధంగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను త్వరగా పరిష్కరింప చేస్తానని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలను ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితాదేవి సందర్శించారు. పాఠశాలలోని పరిస్థితులు బాగాలేవని తమ దృష్టికి రావడంతో పాఠశాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె అన్ని తరగతి గదులను, వంటశాలను, పరిసర ప్రాంతాలను, విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిశీలించారు. పాఠశాలలో పాముల భయం, తాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్ల, తరగతి గదుల కొరత, కిటికీలకు మెష్‌లు మరియు పడుకోవడానికి వసతులు లేవని, తెలుగు, హిందీ, పి.ఇ.టి ఉపాధ్యాయులు ఎ.ఎన్.యం. లేరని విద్యార్థులు తమ సమస్యలను న్యాయమూర్తికి విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక సదుపాయాల పరిస్థితులను బాగు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని, సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి, త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పాఠశాల పరిసర ప్రాంతాల్లో పాములు మరియు ఇతర సమస్యలు ఎక్కువగా ఉండటంతో, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల భద్రత, పరిశుభ్రత, మరియు పాఠశాల వాతావరణం మెరుగుపరచడంలో అన్ని చర్యలూ చేపట్టాలని, త్వరలోనే పాఠశాలకు సురక్షితమైన వాతావరణం కల్పిస్తామని విద్యార్థులకు భరోసా కల్పించారు. విద్యార్థులు భయపడకుండా ఉన్నతంగా చదువుకోవాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ శేషన్న, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియూ లక్ష్యం : జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్ధన్ రెడ్డి




**కృష్ణ మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల సంక్షేమమే పిఆర్టియూ సంఘం లక్ష్యమని జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్ధన్ రెడ్డి అన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు హాజరై, బుధవారం మండలంలోని పిఎస్, జడ్పీ ఉన్నత పాఠశాల గూడేబల్లూర్, కున్సి, కృష్ణ యుపిఎస్ తంగిడిగి పాఠశాలలో పిఆర్టియుటిఎస్ (ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ రాష్ట్రం) మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో 37 వల్ల ఏర్పడ్డ స్థానికత అంశాలు , కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుకు పిఆర్టియు సంఘం అహర్నిశలు కృషి చేస్తుందని పేర్కొన్నారు. కొత్త పిఆర్సి లో 50 శాతం ఫిట్మెంట్ సాధించుటకు ఈ సంఘం పెద్ద ఎత్తున నిరసన, ర్యాలీకి పిఆర్టియు సంఘం వెనుకాడదన్నారు. పెండింగ్ లో ఉన్న నాలుగు డియర్నెస్ అలవెన్స్ లో మంజూరు, ఉపాధ్యాయుల సమస్యలు తీరుతాయని పరిష్కార దిశగా ఈ పిఆర్టి యుటిఎస్ సంఘం మేలు చేకూరుస్తుందన్నారు. పి ఆర్ టి యు టి ఎస్ సంఘంలో ఉండడం చాలా సంతోషంగా ఉందని, ప్రతి ఒక్కరికి మేలు చేస్తుందని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్ ,కిషోర్ కుమార్ అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి, విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు డి తిరుపతి, మండల అధ్యక్షులు విరూపాక్షప్ప పాటిల్, ప్రధాన కార్యదర్శి డీ. శేఖర్, సభ్యులు సంతోషి, సిద్దలింగప్ప పాటిల్, నాగరాజు, తిరుమలరావు, ఎన్ శివరాజు, ఎం రమేష్, పి శ్రీనివాసులు, చంద్రశేఖర్, రామకృష్ణ, అనిల్ కుమార్ పాటిల్, పి.నరేందర్, అజయ్, అర్జున్, రంగారావు, శోభారాణి రాజన్న, కుర్షిదా , రుషిక సుష్మ, షాహిన్, అర్చన ,సౌమ్య, రేణుక, కృష్ణవేణి, పద్మలత ,కళ్యాణి, ఉష, రేణుక దేవి, ఖాసీం ఆలీ , తస్నియత్, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యూ 50 ఏళ్ల స్వర్ణోత్స వాల సభను జయప్రదం చేయండి



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పిడు ఎస్ యూ 50 ఏళ్ల స్వర్ణోత్స వాల సభ ను జయప్రదం చేయాలని పిడి ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.సాయికుమార్ ,జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మారుతి ,సీతారాం అన్నారు. పాలమూరు యూనివర్సిటీ పరిధిలో తాజా ,మాజీ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నాయకులు బుధవారం సమావేశం ఏర్పాటు చేసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1989 సంవత్సరంలో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మత ఉన్మాద కంబంద అస్తలో విద్యార్థి లోకం కొట్టుమి ట్టాడుతుంది. విద్యార్థుల ప్రభావితం చీకటిలో మంగుతున్నదన్నారు. విద్యారంగం సంక్షోభంలో అల్లాడుతుంది. వలసలతో కొనసాగుతున్నది. సరిగ్గా ఇదే సమయంలో పి డి ఎస్ యూ యొక్క స్థాయిలో తుని వెయ్యాలని అరాచక శక్తులు , కుట్రలు పన్నిన మొక్కవోని ధైర్య సాహసంతో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతూ వస్తున్నదన్నారు.శ్రమజీవుల అణిచివేత కోసం శ్రామిక వర్గ నాయకత్వాన్ని అందిస్తూనే ఉన్నది. ఉమ్మడి జిల్లా నలుమూలల తన ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నది. విద్యార్థులను దేశభక్తి కలిగిన వారిగా తీర్చి దిద్దుతుంది సమాజ అవగాహనను విద్యార్థులకు విరజాలుతుంది. ఈ క్రమంలో అనేకమంది సాయిలు, వెంకటేష్ , లక్షాల కొరకు తన ప్రాణాలను అర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1974 నుండి 2024 వరకు 50 ఏళ్ల తన ప్రస్థానం సందర్భంగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో పిడి ఎస్ యూ 50 ఏళ్ల స్వర్ణోత్సవాల ఈ నెల 24 న మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభను పి డి ఎస్ యూ తాజా, మాజీ నాయకులు విద్యార్థులు , యువకులు విద్యావేత్తలు మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పిడి ఎస్ యూ 50 ఏళ్ల స్వర్ణోత్సవాల లోగోను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పిడి ఎస్ యూ మాజీ నాయకులు బి.రాము, కాలేశ్వర్ , దేవేందర్ , అరుణ్ కుమార్ ,అంబాదాస్, సాంబశివుడు, ఎస్.కిరణ్ , వెంకట్ , గణేష్ ప్రస్తుత, నారాయణపేట జిల్లా కార్యదర్శి అజయ్, గద్వాల్ జిల్లా అధ్యక్షుడు హరీష్ , గణేష్ , బాలు తో పాటు ప్రస్తుత ఉమ్మడి నాలుగు జిల్లాల నాయకత్వం పాల్గొన్నారు.

## 6 గ్యారంటీలు అమలు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గారెంటీలను అమలుపరిచే బాధ్యత తమ ప్రభుత్వాన్ని దేనిని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కె రాజేష్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంల కేంద్రానికి చేరుకున్న వారు మండల సమావేశం హాల్లో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రుణమాఫీ అమలు చేసిందని త్వరలోనే రైతు భరోసా పథకాన్ని కూడా అమలు చేసిందన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసిన ఘనత తమ ప్రభుత్వాన్ని దానిని ఆయన అన్నారు. మిగతా 6 గ్యారంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ప్రజలు ఎవరు భయపడాల్సిన పనిలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, బుచ్చిరెడ్డి, ప్రకాష్, శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, నిరంజన్, సంబంధిత అధికారులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత : ఎస్ఐ మురళీ



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పట్టణ కేంద్రంలో అశోక్ నగర్ కు చెందిన ఇంద్రజ అనే మహిళ మండల చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి తక్కువ ధరకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని సేకరించి వాటిని ఎక్కువ ధరకు అమ్మడానికి కన్మనూర్ గ్రామంలోని ఒక ఇంటిలో రేషన్ బియ్యాన్ని డంపు చేయడం జరిగింది. ఈ విషయాన్ని మరికల్ పోలీసులు పక్కా సమాచారంతో ఎస్సై మురళి పోలీస్ సిబ్బంది అధికారులతో దాడులు నిర్వహించి 17.80 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ కు తరలించి డిటి అధికారితో పంచనామా చేసి అనంతరం ఇంద్రజ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ మురళీ తెలిపారు. ఈ సందర్భంగా మరికల్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా వ్యక్తులు అక్రమంగా తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మడానికి చూస్తే అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## కలెక్టరేట్ గణనాథుడి నిమజ్జనం పూర్తి - నిమజ్జన పూజ చేసిన కలెక్టర్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** కలెక్టరేట్‌లో వినాయక చవితి రోజు ప్రతిష్టించిన మట్టి వినాయకుడిని బుధవారం కలెక్టరేట్ అధికారులు నిమజ్జనం చేశారు. గత ఐదు రోజులుగా కలెక్టరేట్ లో మట్టి వినాయక విగ్రహానికి కార్యాలయ అధికారులు ఉద్యోగులు, సిబ్బంది భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కలెక్టరేట్ లోని మట్టి వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. గణపతి లడ్డును కలెక్టరేట్ ఏవోజయసుధ, సర్వేయర్ మల్లేష్‌కు అందజేశారు. అనంతరం వినాయక విగ్రహాన్ని అధికారులు, సిబ్బంది ప్రత్యేక వాహనంలో తరలించి పట్టణ శివారులోని కొండారెడ్డిపల్లి చెరువు లో శాస్త్రోక్తంగా నిమజ్జనం చేశారు. అంతకు ముందు కలెక్టరేట్ ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ లోని అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, పి ఎస్ ఆర్, కలెక్టర్ సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ముళ్ళ పొదల్లో చిన్నారి పసికందు





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** అప్పుడే పుట్టిన పసి కందు బిడ్డను వదిలేసిన సంఘటన దేవరకద్ర మండల పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే దేవరకద్ర మండలం, డోకూరు గ్రామ స్టేజి దగ్గర ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అప్పుడే పుట్టిన పసి పాపను పొదల్లో వదిలేసి వెళ్లారు. దేవరకద్ర పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి తన సొంత గ్రామానికి మార్నింగ్ టైం వాకింగ్ టైం వెళుతుండగా రోడ్డ్ ప్రక్కనే చీమలు పట్టి ఏడుస్తున్న పసిపాపను చూసి వెంబడే స్థానికులకు అదేవిధంగా అంగన్వాడి ఆశ వర్కర్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటన స్థలానికి అంగన్వాడి టీచర్ విజయలక్ష్మి.ఆశ వర్కర్. యాదమ్మ. చేరుకొని ఆ పసిపాపను ఆసుపత్రికి తరలించి వైద్యం అందించారు. స్థానిక పోలీస్ స్టేషన్ దగ్గరికి .వెళ్లి ఎస్సై నాగన్న. పోలీసుల. బృందం ఆధ్వర్యంలో ఐసిడిఎస్ అధికారులకు అప్పగించారు. ఈ ఐసిపిఎస్ అధికారి సద్దాం హుస్సేన్. స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకారానికి మంత్రులను ఆహ్వానించిన చైర్మన్



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** ఆలంపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా ఈనెల 13న ప్రమాణ స్వీకారం చేయబోతున్న నూతన చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, పాలక మండలి సభ్యులు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి ఎస్ .ఏ .సంపత్ కుమార్ ,తో కలిసి, బుధవారం రోజు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలను కలిసి ఆలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఉంటుందని అట్టి ప్రమాణ శ్రీకారానికి రావాలని మంత్రులను నూతన మార్కెట్ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్లు ఆహ్వానించారు. అంతకంటే ముందుగా ఇద్దరు మంత్రులను మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ ను నూతన చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు శాలలతో ఘనంగా సన్మానించారు.

## మల్లమ్మ కుంట పనులు శరవేగంగా చేపట్టాలి : నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ



**అలంపూర్ మేజర్ న్యూస్:** మల్లమ్మ కుంట పనులను శరవేగంగా చేపట్టాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. ఎం .సంతోష్ ను ఆదేశించారు. బుధవారం రోజు ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అలంపూర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ ను మర్యాదపూర్వకంగా కలిసి తుమ్మిళ్లలిఫ్ట్ ద్వారా చివరి ఆయకట్టు రైతులకు నీరు పారకపోవడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,నిధులు మంజూరు చేసి పనులను పూర్తిచేయాలని ఆదేశాలు ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి మల్లమ్మ కుంట పనులను త్వరగా చేపట్టాలని కోరడంతో స్పందించిన డిటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జ వెంటనే జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బియ్యం సంతోష్ తో చెరవాణిలో మాట్లాడి మల్లమ్మ కుంట పనులను త్వరగా ప్రారంభించి పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. మల్లమ్మ కుంట పనులను త్వరగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు ఇవ్వడంతో మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ ఆర్డిఎస్ చైర్మన్ తనగల సీతారాం రెడ్డి, నూతన మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వైస్ చైర్మన్ కుమార్, జోగులాంబ గద్వాల జిల్లా కిషన్ సెల్ అధ్యక్షులు ఎనుముల నాగరాజు ,రామాపురం జగన్ గౌడ్ ,కొంకల యోగి రెడ్డి, తదితరులు నీటిపారుదారుల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బహుజనులు రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేయాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** బహుజన్ సమాజ్ పార్టీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల కార్యవర్గ సమావేశం హైదరాబాద్ లో జరుగుతున్న సందర్భంగా తెలుగు రాష్ట్రాల జాతీయ ఇంచార్జ్ కోఆర్డినేటర్ రాజ్యసభ సభ్యులు రాంజీ గౌతమ్ కి శంషాబాద్ విమానాశ్రయం నుండి ఘన స్వాగతం పలకడానికి మక్తల్, నారాయణపేట నియోజకవర్గాల నుండి బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. అసెంబ్లీ ఇంచార్జ్ పాలెం వెంకటయ్య మాట్లాడుతూ... బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క బహుజనుడు కృషి చేయాలన్నారు. ఈ దేశంలో 93% ఉన్న పేద ప్రజలకు సామాజిక న్యాయం అన్ని వనరుల్లో సమానమైన వాటా కోసం బహుజన్ సమాజ్ పార్టీ కృషి చేస్తుందని అన్నారు. మనువాద పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ బహుజనులను విచిన్నం చేయడానికి అనేక కుట్రలు చేస్తున్నారని అన్నారు. బెహన్ కుమారి మాయావతి నాయకత్వంలో బహుజన సమాజ్ పార్టీని ప్రజలందరూ బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా అధ్యక్షులు బొదిగల శ్రీనివాస్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండారి చంద్రశేఖర్, నారాయణపేట సోషల్ మీడియా ఇంచార్జ్ అశోక్, నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షులు హనుమంతు, కృష్ణ మండల అధ్యక్షులు మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బీచుపల్లి, నదిలో గణేష్ నిమజ్జన ప్రాంతాలని పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్





**ఎర్రవలి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా బుధవారం నుండినుండి గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపిఎస్ బుధవారం జిల్లా లో పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతం అయిన బీచుపల్లి దగ్గర కృష్ణ నదిలో నిమజ్జన ప్రదేశం ను,పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను ,పోలీస్ బందోబస్తు ను పర్యవేక్షించారు. బీచుపల్లి దగ్గర ఇప్పటి వరకు ఎన్ని విగ్రహాలు నిమజ్జన అయ్యావి, ఇతర జిల్లాల నుండి ఎన్ని విగ్రహాలు వచ్చాయి , ఇంకా ఎన్ని రావచ్చు, మన జిల్లా నుండి ఎన్ని వచ్చాయి, తదితర వివరాలను అలంపూర్ సి. ఐ రవి బాబు ఎస్పీ కి వివరించారు. అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని అలంపూర్ సి. ఐ కి ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ శ్రీ కె .సత్యనారాయణ ఆలంపూర్ సిఐ రవి బాబు, గద్వాల్ సిఐ నాగేశ్వర రెడ్డి, గద్వాల్ ఎస్సై శ్రీనివాస్, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, బీచుపల్లి సెక్రటరీ, ఫైర్ సిబ్బంది, గజ ఇతగాళ్ళు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సమాజానికి ఆదర్శం ఉపాధ్యాయుడు : కేఎమ్ఆర్‌ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ రావు



**చిన్నంబావి మేజర్ న్యూస్:** సమాజ స్థితిగతులను మార్చే అవకాశం ఒక ఉపాధ్యాయునికే ఉంటుందని ప్రతి ఉపాధ్యాయుడు విజ్ఞాన ఘని అని కేఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ కొత్త కళ్యాణ్ కుమార్ రావ్ అన్నారు. బుధవారం చిన్నంబావి మండల పరిధిలోని వెల్టూరు అమ్మ ఆదర్శ ప్రభుత్వ పాఠశాలను చూడడానికి విచ్చేసిన యాపర్ల జిహెచ్ఎం పలుస శంకర్ గౌడ్ ఇటీవల రాష్ట్ర డిప్యూటీ సీఎం చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడంతో వెల్టూరు ప్రభుత్వ పాఠశాలను చూడడానికి విచ్చేసిన ఆయనను కొత్త కళ్యాణ్ కుమార్ రావు మరియు పాఠశాల ఉపాధ్యాయులు యపర్ల హెచ్ఎం శంకర్‌గౌడ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ నైపుణ్యం గల ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో ఉంటారని వారి సమక్షంలో విద్యార్థులు దేశ పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంతో అవకాశం ఉంటుందని ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల భవిష్యత్తును ఆకాంక్షిస్తాయని ఎందరో మేధావులు ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారేనని కళ్యాణ్ రావు అన్నారు. మండలంలో వెల్టూరు అమ్మ ఆదర్శ ప్రాథమిక పాఠశాల పలు పాఠశాలలకు ఆదర్శంగా ఉందని అందుకే తాను పాఠశాలను చూడడానికి వచ్చారని శంకర్ గౌడ్ అన్నారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందడం ఆనందం కలిగిందని అన్నారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో రమణారావు, ఎంపియు రామస్వామి, ఉపాధ్యాయులు గణేష్, శివరాం, రజిని, ధరణి, వెంకటేష్, ఈశ్వర్ రెడ్డి, గ్రామస్తులు ధర్మేందర్, పురేందర్, గంగాధర్, సురేష్, పెరుమాళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాయకులు చంద్రశేఖర యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం శాంతియుతంగా జరుపుకోవాలి : డిపిఓ పార్థసారథి




**గండీడ్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నాడు పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి డిపిఓ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు అందరూ గణేష్ నిమజ్జనంలో ప్రత్యేక దృష్టి పెట్టి నిమజ్జన కార్యక్రమాలు సక్రమంగా జరిగేటట్లు చూసుకోవాలని ఆయన తెలిపారు. ప్రజలందరూ కలిసికట్టుగా ఉండి నిమజ్జన కార్యక్రమాలను జరుపుకోవాలని ఆయన తెలిపారు.నిమజ్జన కార్యక్రమంలో చిన్న పిల్లలను తీసుకొని పోరాదని వారు తెలిపారు.అదేవిధంగా13 తారీకు నాడు ప్రతి గ్రామపంచాయతీలో ఓటర్ లిస్టు జాబితాను వార్డుల వారిగా ఏర్పాటుచేసి గ్రామపంచాయతీలో ప్రజలకు వివరించాలని వారు తెలిపారు.14 తారీకు రోజు ఓటర్ లిస్టులో ఏమైనా పొరపాట్లు ఉంటే పంచాయతీ కార్యదర్శులకు ప్రజలు తెలుపవచ్చునని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దేవన్న,ఎంపీఓ నరేందర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ మండలం మన్న నూర్ గ్రామంలో దివంగత కవి గాయకులు ప్రజా యుద్ధనౌక గద్దర్ విగ్రహం ఏర్పాటు కొరకై భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే డా చిక్కుడు వంశీకృష్ణ ఈ కార్యక్రమం లో ప్రముఖ పాత్రికేయులు పాశం యాదగిరి, కవి గాయకులు ఏపూరి సోమన్న , ఇతర ప్రముఖులు స్థానిక నాయకులు గద్దర్ అభిమానులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిన్న మందడి గ్రామంలో తోకలి బుచ్చన్న(85) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి తెలుపగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మేఘన్న అభయహస్తం ద్వారా మృతి చెందిన తోకలి బుచ్చన్న కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ యాదవ్, వి కురుమూర్తి, ఎం రమేష్, వెంకటయ్య, పానుగంటి కృష్ణ, వాకిటి రవి పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం : ఎమ్మెల్యే

**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు మెట్టుపల్లి కి చెందిన తెలుగు జింకల బొజ్జమ్మ భర్త జింకల ఈదన్న గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న నందిమల్ల చంద్రమౌళి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రగాఢ సంతాపం తెలిపి, రూ.5వేలు ఆర్థిక సాయాన్ని నాయకుల ద్వారా పంపించారు. బుధవారం నందిమల్ల చంద్రమౌళి మృతురాలి భర్త ఈదన్న రూ.5వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే ఎప్పుడు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో రంగం చిన్నకృష్ణ, రంగం మన్యం, రవీంద్ర నాయక్, జాజుల బలరాం, రంగం అద్దాల బాలయ్య, కొండన్న తదితరులు ఉన్నారు.

## చోరీకి యత్నం విద్యుత్ ఘాతంతో తండ్రి కొడుకు మృతి





**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** సోలార్ ప్లాంట్ లు కేబుల్ దొంగతనానికి వెళ్లి ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు మృతి చెందిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి మండల పరిధిలోని బోయిన్పల్లి గ్రామంలో సోలార్ ప్లాంట్ లు తరచుగా కేబుల్ దొంగతనాలు జరుగుతుండడంతో దొంగతనాలను దృష్టిలో పెట్టుకొని రెండు అంచల ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకున్నారు ప్లాంట్ లోపల భాగంలో ఎలక్ట్రిక్ ఫినిషింగ్ ఏర్పాటు చేసుకొని రాత్రి సుమారు 9 గంటల సమయంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేసే ఉద్దేశంతో అవుట్డోర్ ఫెన్సింగ్ ని కట్ చేసి ఇన్నర్ ఫెన్సింగ్ లో ఉన్న ఎలక్ట్రిక్ ఫెన్సింగ్ ని పట్టుకోగా షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందారు గమనించిన సోలార్ ప్లాంట్ వాళ్లు పోలీసులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న ఎస్ఐ శివ నాగేశ్వర్ నాయుడు స్థానానికి చేరుకొని పరిశీలించారు. వీరిని జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది అక్కడ వైర్ కట్టర్లు ఒక టవర్ లోపల రాళు గోనె సంచులు కూడా లభించాయి వీరు రాగి తీగ దొంగిలించే ఉద్దేశంతోనే ఫెన్సింగ్ కట్ చేసి సోలార్ ప్లాంట్ లోపలికి వచ్చారని ప్రాథమిక విచారణలో తెలిసిందని ఎస్ఐ తెలిపారు మృతులు బాలస్వామి 42 ఇటిక్యాల మండలం జోగులాంబ గద్వాల అదేవిధంగా అతని కుమారుడు జయరాజ్ 17 సంవత్సరాలు అని గుర్తించామని ఎస్సై తెలిపారు.

## నిమజ్జనానికి బయలుదేరిన గణేశుడు





**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో వినాయక నిమర్జనానికి బయలుదేరిన గణనాధులు శివాలయం దేవాలయంలో 5వ రోజులుగా ప్రత్యేక పూజలు అందుకున్న గణనాథుడు వినాయకుని లడ్డు వేలం పాటలో భక్తులు పాల్గొని లడ్డు వేణు వేలంపాటలో వినయ్ 25500 నీరజ్ 10000 పాట పాడే దక్కించుకున్నారు. తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంగరంగ వైభవంగా ఆధ్యాత్మిక సాంప్రదాయాలతో భక్తి భజన బృందాలచే కీర్తనలతో చిన్నారులు దీపరాధనతో గణేష్ మహారాజు ను ఊరేగింపు చేశారు .గ్రామ వాడలలో ఆధ్యాత్మిక పండగ వాతావరణం నెలకొంది ఈ రకమైన ఆధ్యాత్మిక ఉట్టిపడేలా సాంప్రదాయం అందరికీ ఆదర్శంగా వినాయక నిమజ్జనం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులో నిమజ్జన కార్యక్రమమ్ ముగిసింది. ఈ నిమజ్జన కార్యక్రమంలో శివాలయ భక్త బృందం గ్రామ పెద్దలు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసింది: మేఘా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని బుధవారం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను శ్రీరంగాపూర్ ఎమ్మార్వో మురళీధర్ అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామాల లబ్ధిదారులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు కచ్చితంగా అందుతాయని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి మహిళకు ప్రతి పనిలో మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి రాములు,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరేందర్ రెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, ఎక్స్ ఎంపిటిసి వెంకటయ్య నాయుడు, మరియు కాంగ్రెస్ నాయకులు ఎండి వహీద్, ఏదుట్ల శీను, బి రమేష్, మద్దిలేటి, పసుల రాజవర్ధన్, రామరాజు, ఎండి జావిద్, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు. పాల్గొన్నారు.

## కోటి ఉమెన్స్ కాలేజ్‌కు చాకలి ఐలమ్మ పేరు చారిత్రాత్మకం

### - రజకసంఘం మండల అధ్యక్షులు దండు శంకర్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి ఉమెన్స్ కళాశాలకు చాకలి ఐలమ్మ పేరు పెట్టడం చారిత్రాత్మకమని రజకసంఘం రాజాపూర్ మండల అధ్యక్షులు దండు శంకర్ పేర్కొన్నారు. రజకులకు గొప్ప గుర్తింపునిస్తున్న ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఏ ప్రభుత్వాలు కూడ రజకుల అభివృద్ధిని పట్టించుకోలేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రజకులకు సమాజంలో గొప్ప గుర్తింపును ఇచ్చే విధంగా చాకలి ఐలమ్మ పేరును కోటి ఉమెన్స్ కాలేజ్ కు పెట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా రాజాపూర్ మండల రజక సంఘం నాయకుల తరపున మండల అధ్యక్షులు దండు శంకర్ హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేసిన పూర్వ విద్యార్థులు



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో మండల స్థాయి ఆటల పోటీలు నిర్వహించారు. మదనాపురం హైస్కూల్ లో చదువుకున్న పూర్వవిద్యార్థులు (1982) బ్యాచ్ విద్యార్థులు సొంత స్కూల్ లో చదువుకున్న అభిమానం తో విద్యార్థలకు 32 మంది కి స్పోర్ట్స్ టీ షర్ట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్, ఆంజనేయులు, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 70 వేలకు లడ్డూను దక్కించుకున్న తెలుగు రమేష్



**అలంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని సింగవరం వన్ గ్రామంలో వినాయకుని విగ్రహం గ్రామస్తులు నిలబెట్టి పూజలు చేయడంతో బుధవారం రోజు వినాయకుని విగ్రహం దగ్గర పూజలు అందుకున్న లడ్డు వేలం పాటను గ్రామస్తుల పెద్దలు వినాయకుని నిర్వాహకుల సమక్షంలో లడ్డూ వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఆ గ్రామానికి చెందిన తెలుగు రమేష్ అనే భక్తుడు లడ్డు వేలం రూ 70 వేలకు వేలం పాట పాడి లడ్డు ప్రసాదమును దక్కించుకున్నాడు. గ్రామంలో లడ్డు వేలంపాట పెద్ద మొత్తంలో భక్తుడు వేలంపాట పాడడంతో గ్రామానికి చెందిన ప్రజలు వినాయకుని విగ్రహం నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఉపసర్పంచ్ మద్దిలేటి, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ

**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. బుధవారం నుండి గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు జిల్లా లో పెద్ద ఎత్తున గణేష్ నిమజ్జనం జరిగే ప్రాంతం అయిన బీచూపల్లి దగ్గర కృష్ణ నదిలో నిమజ్జన ప్రదేశంను, గద్వాల దగ్గర నది అగ్రహారం ప్రాంతాలను పరిశీలించి అక్కడ ఏర్పాటు చేసిన భద్రత చర్యలను ,పోలీస్ బందోబస్తు ను పర్యవేక్షించారు. క్రేన్స్ ఏర్పాటు చేసిన స్థలాన్ని పరిశీలించారు. నది ప్రవాహానికి దగ్గరలో భద్రత కోసం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన బారికేట్స్ నీ పరిశీలించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డి. ఎస్పీ కె .సత్యనారాయణ, ఆలంపూర్ సిఐ రవి బాబు, గద్వాల్ సిఐ నాగేశ్వర రెడ్డి, గద్వాల్ ఎస్సై శ్రీనివాస్, ఇటిక్యాల ఎస్సై వెంకటేష్, బీచుపల్లి సెక్రటరీ, ఫైర్ సిబ్బంది, గజ ఇతగాళ్ళు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గణేష్ విగ్రహ ఉత్సవ పూజలు



**అమరచింత, మేజర్ న్యూస్:** వినాయక చవితి సందర్భంగా అమరచింత మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన వినాయక మండపాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలను కొనసాగిస్తున్నారు. బుధవారం పట్టణంలోని బీసీ కాలనీ లోని గణేష్ నగర్ లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహ మండపంలో భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అమరచింత పట్టణానికి చెందిన చేనేత పారిశ్రామికవేత్త మహంకాళి శ్రీనివాసులు భక్తులకు ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే పట్టణంలోని శివాజీ నగర్, జగన్ వాడ, రాంనగర్, సంతోష్ నగర్, తిరుమల వీధి, మహంకాల వీధి, సుభాష్ నగర్, గాంధీనగర్, శ్రీకృష్ణ నగర్, పలు వీధులలో నెలకొల్పిన వినాయక మండపాలలో భక్తులు పూజలను నిర్వహిస్తున్నారు. గణేష్ నగర్ లో వినాయక విగ్రహ నిర్వాహకులు చిన్ని సీతారాములు, ఒగ్గు రామలింగం, కొంకతి నరసింహ, ఒగ్గు రమేష్, శ్రీకాంత్, బావుండ్ల గోపి, అలివేలమ్మ, సువర్ణ, సంధ్య, సాకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలెక్టర్ పరామర్శ



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్ :** దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తండ్రి జి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందడంతో బుధవారం జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ నేత అశ్వద్ధామ రెడ్డి, వనపర్తి కాంగ్రెస్ నాయకులు ఆదిత్య రెడ్డి లు జి.కృష్ణారెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉమ్మడి జిల్లా నుంచి వివిధ పార్టీలకు చెందిన నేతలు, అధికారులు, మీడియా ప్రతినిధులు కృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోఠి ఉమెన్స్ మహిళ వర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు, ఆమె మనవరాలు శ్వేత కు మహిళా కమిషన్ సభ్యురాలుగా ప్రకటించడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు, ఉద్యమ నాయకులను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు మరువదని, వారిని గుర్తిస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, జిల్లెల్ల మాజీ సర్పంచ్ రాములు, నాయకులు గోపాల్, దామోదర్ గౌడ్, సంతు యాదవ్, హరిదాసు, నాని యాదవ్ ,సైదులు యాదవ్, పడకంటి వెంకటేష్, ముత్యం యాదవ్, వెంకటేష్,రజక సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## డీజేలకు నో పర్మిషన్ : రూరల్ సీఐ నాగార్జున గౌడ్



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల వద్ద ఊరేగింపు సమయంలో డీజే లకు సంబంధించి ఎటువంటి పర్మిషన్ లేదని ఎవరైనా రూల్స్ అధిగమిస్తే డీజే లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ సీఐ నాగార్జున గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో వినాయక మండపాల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో ఉన్న వినాయకుల వద్ద డిజెలు పెట్టి ఊరేగింపు చేయకూడదని ఒకవేళ ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి డీజే లను పెట్టినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి డీజే బాక్సును చేసి కోర్టులో అప్పగిస్తామన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు. ఎంపీడీవో గీతాంజలి. పోలీస్ సిబ్బంది స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు : ఎస్సై బి.సురేష్



**అమరచింత, మేజర్ న్యూస్:** వినాయక నవరాత్రుల సందర్భంగా ప్రతిష్టించిన వినాయక మండపాల నిర్వహకులు పోలీస్ నిబంధనలను ఉల్లంఘించినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్సై బి సురేష్ హెచ్చరించారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీలోని రామ్ నగర్ లో ప్రతిష్టించిన వినాయక మండపాన్ని పోలీస్ బృందం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వినాయక మండపాల దగ్గర పాయింట్ బుకింగ్ ఉందా, లేదా అని పరిశీలించారు. గణేష్ విగ్రహ మండపాలలో నిర్వాహకులు డిజె సౌండ్స్ పెట్టరాదని సూచించారు. నిమజ్జన వేల పోలీస్ బందోబస్తు పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ. జమీర్, పిసి. పర్వతాలు, సహదేవుడు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జనానికి పటిష్టమైన బందోబస్తు - ఎస్పీ



**వనపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ బందోబస్తు చర్యలను చేపట్టామని, అందరూ ప్రశాంత నిమజ్జనమునకు సహకరించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కోరారు. వనపర్తి పట్టణంలో గణేష్ శోభాయాత్ర వెళ్ళే మార్గాలు మర్రికుంట, కొత్త బస్టాండ్, పాలిటెక్నిక్ కాలేజ్ ,రాజీవ్ చౌక్ ,అంబేద్కర్ చౌక్, గాంధీ చౌక్, చింతల్ హనుమాన్, నిమజ్జనం జరిగే నల్ల చెరువు ప్రాంతాలను ఎస్పీ పరిశీలించారు. వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరుపుకోవాలని, అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని కోరారు. జిల్లా ఎస్పీ వెంట మున్సిపల్ కమిషనర్ పూర్ణ చందర్, మున్సిపల్ డిఈ యూనిస్, వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, టౌన్ ఎస్ఐ జయన్న, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు



**మాగనూర్ మేజర్న్యూస్:** వినాయక చవితి వేడుకలు పురస్కరించుకునీ మండల కేంద్రంలోని ఒకటవ వార్డు(జై శ్రీరామ్ కాలనీ)లో జై శ్రీరామ్ యూత్ అధ్వర్యంలో మండపం ఏర్పాటుచేసిన గణనాధుని దగ్గర బుధవారం భక్తి శ్రద్ధలతో గజాననుడికి ప్రత్యేకంగా పూలహారాలతో అలంకరణ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చిన్న, పెద్ద మొక్కులు చెల్లించి స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మహదేవ్, రాజు ,నర్సిములు, వెంకటేష్, అఖిల్, కనకప్ప, రవి, ఆనంద్, వీరేష్, నవీన్, అబ్దుల్, తరుణ్, ఉస్సేన్,గోపి, నవాబ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో గననాథుని నిమజ్జనం

**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వీపనగండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన గణనాథున్ని ప్రత్యేక పూజల అనంతరం భక్తి శ్రద్దలతో బుధవారం నిమజ్జనం చేశారు. చివరిరోజు డాక్టర్ వంశీకృష్ణ తండ్రి బందారు బిచ్చన్న భకులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ లు రాజశేఖర్. హేమవర్ధన్. శ్వేత సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులే

### - సిపిఎం జిల్లా కార్యదర్శి వర్దం పర్వతాలు



**నాగర్కర్నూల్, మేజర్న్యూస్:** సి.పి.యం నాగర్కర్నూలు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ విలీనం, వక్రీకరణలు అనే బుక్ లేట్ ను సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కార్యాలయంలో బుధవారంవిడుదల చేశారుఆ సందర్భంగా వర్దం పర్వతాలు మాట్లాడుతూ తెలంగాణ సాయి దా రైతాంగ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులేనని అన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పేదలందరికీ ఐక్యం చేసి వీరోచిత పోరాటం చేసి 10 లక్షల ఎకరాల భూమిని పంచి, మూడువేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాని దేనని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు, బి ఆంజనేయులు, శ్రీ ఆంజనేయులు, జిల్లా నాయకులుఎస్ మల్లేష్, డి ఈశ్వర్, అశోక్, రామయ్య, దశరథం, బాలస్వామి, శివ రాములుతదితరులు పాల్గొన్నారు.

## కబడ్డీ పోటీలలో మీర్జాపూర్ జట్టు గెలుపు




**కోస్గి మేజర్ న్యూస్:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యం లో నిర్బహించిన కబడ్డీ పోటీలలో మిర్జాపూర్ జిల్లా పరిషత్ కబడ్డీ జట్టు గెలుపు సాధించినట్లు వ్యాయమ ఉపాధ్యాయుడు రాజు తెలిపారు. బుధవారం కోస్గిలో జరిగిన కబడ్డీ పోటీలలో మీర్జాపూర్ ఉన్నత పాఠశాల బాలికల జట్టు విజయం సాధించినట్లు వారు తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానములో సీనియర్ బాలికల విభాగం లో జరిగిన ఫైనల్స్ లో 16 -6 పాయింట్ల స్కోర్ తో మీర్జాపూర్ గ్రామ ఉన్నత పాఠశాల టీం విజయం సాధించి కప్ కైవసం చేసుకుంది. ఈ మేరకు విద్యార్థులను అభినందిస్తూ నిర్వాహకులు బహుమతి అందించారు.

## కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళనలను విజయవంతం చేయండి

### - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఏం బాల్ నరసింహ

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్న్యూస్:** నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ లక్ష్మణాచారి భవన్ లో పత్రిక విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల్ నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాల కారణంగా ప్రాణ నష్టం, ఆర్థిక నష్టాన్ని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని డిమాండ్, చేశారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా జిల్లాల్లో చెరువు లకు గ%శీ%డ్లు పడి పంట నష్టం జరిగిందన్నారు. వందలాది ఇల్లు మట్టి ఇల్లు కూలిపోయాయని వర్షాల కారణంగా కొన్ని జిల్లాలలో మొత్తం పంటలు,ప్రాణ నష్టం జరిగిన కూడా కేంద్రం ప్రభుత్వం ఇంతవరకు ఏలాంటి ఆర్థిక సహకారం అందించలేదన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వెసి కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించి పదివేల కోట్ల రూపాయలను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిమాండ్ చేశారు, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కలెక్టరేట్ల ముందు ఆందోళన నిర్వహించాలని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జిల్లా నలుమూలల నుంచి సిపిఐ నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## తిరుమలాపూర్ గ్రామంలో పశువుల దవాఖానాన్ని ఏర్పాటు చేయండి

### - ఎమ్మెల్యేకు విన్నవించిన యాదయ్య



**రాజాపూర్, మేజర్న్యూస్:** రాజాపూర్ మండల కేంద్రం నుండి 7 కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుమలాపూర్ గ్రామంలో పశువుల దవాఖానాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తిరుమలాపూర్ గ్రామానికి చెందిన పోలేపల్లి యాదయ్య బుధవారం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే తమ గ్రామంలోని ఎస్సీ కాలనీలో రోడ్లు, సిసి రోడ్ల విషయమై ఎమ్మెల్యేను కలిసినట్టు యాదయ్య తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ తిరుమలాపూర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు యాదయ్య పేర్కొన్నారు.

## నిమజ్జనానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్కర్నూల్, మేజర్ న్యూస్:** జిల్లాలో వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులు కట్టు దిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. బుధవారం నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలోని నాగనూల్ చెరువును పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సందర్శించి నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న చర్యల గురించి అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అపశృతితులు తావులేకుండా ఆనందోత్సాహాల నడుమ భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవం జరుపుకోవాలని ప్రజలను కోరారు. పట్టణాలలో నిమజ్జన ఉత్సవం సాఫీగా జరిగేలా తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా అక్కడక్కడా ఉన్న గుంతలను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించాలని పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ ఆర్డిఓ సురేష్ బాబు, నాగర్ కర్నూల్ డి.ఎస్.పి శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, నాగర్ కర్నూల్ తాహసిల్దార్ చంద్రశేఖర్, ఎస్సై గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

## హిందీ ప్రచార సమితిలో విద్యార్థులకు పోటీలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని హిందీ ప్రచార సమితి నారాయణపేట వారు హిందీ దినోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు మరియు 8,9,10 తరగతి విద్యార్థులకు దేశ భక్తి,భక్తి పాటలు, డిక్టేషన్ మొదలగు పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15 న నగదు బహుమతులను స్థానిక హిందీ ప్రచార సమితి కార్యాలయంలో అందచేస్తారని హిందీ ప్రచార సమితి కార్యదర్శి అమర్నాథ్ కాంబ్లె,సభ్యులు సుఖ్ దేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు దత్తాత్రేయ, శంకర్, హెచ్.నర్సింహా, అరవింద్, బాలకృష్ణ, ఉజ్వలా, విజయలక్ష్మి, అనురాధ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతు ధర్నా జయప్రదం చేయండి



**మాగనూరు మేజర్ న్యూస్:** అర్హులైన రైతులకు పంట రుణమాఫీ చేయాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సెప్టంబ ర్ 13న కలెక్టర్ కార్యాలయం ముందు జరుగు ధర్నాలో రైతులు పెద్దయె గోత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుంజనూరు ఆంజనేయులు తెలిపారు. మండలకేంద్రంలో జరిగిన సమావేశంలో ధర్నా కరపత్రం ను విడుదలచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా రైతులందరికీ 2లక్షల రుణమాఫీ చేస్తామని హామీనిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత రేషన్ కార్డు, ఇతర నిబంధనలపేరుతో రైతులకు రుణమా ఫి చేయకుండా కాలయాపన చేయయడం సరైంది కాదన్నారు. వెంటనే రైతులందరికీ రుణమాఫి వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం పంట పెట్టుబడికిచ్చే రైతుబంధు ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ అప్పులు తెచ్చి పెట్టుబడిపెట్టుకున్నారు. వెంటనే పెట్టుబడి రైతుభరోసా సహాయం ఎకరకు 15వేలు ఇవ్వాలని అన్నారు. ఈ మధ్యకురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా ఎకరకు 30 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు భరత్ కుమార్, వాకిటి వెంకటయ్య పి బాబు రైతులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాన్ని భారీగా ఊరేగింపు



**ఐజ మేజర్ న్యూస్:** కిష్టాపూర్ గ్రామంలో 5వ రోజు అంగరంగ వైభవంగా ఆధ్యాత్మిక సాంప్రదాయాలతో భక్తి భజన బృందాలచే కీర్తనలతో చిన్నారులు దీపరాధనతో గణేష్ మహారాజు ను ఊరేగింపు చేశారు .గ్రామ వాడలలో ఆధ్యాత్మిక పండగ వాతావరణం. ఈ రకమైన ఆధ్యాత్మిక ఉట్టిపడేలా సాంప్రదాయం జోగులాంబ గద్వాల జిల్లాలో అందరికీ ఆదర్శంగా నిమజ్జన కార్యక్రమం. అయిజ మండలం కిష్టాపురం గ్రామంలో సిద్ధి సమేత విఘ్నేశ్వర స్వామి వార్లు మండపంలో కొలువై ఐదు రోజులు నిర్విరామంగా ఉదయము సాయంత్రము అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కైంకర్యాలు నిర్వహించి భక్తులు తరించారు. ప్రస్తుతం గణేష్ మహారాజు నిమజ్జనం యూత్ కు అద్భుతమైన ఆధ్యాత్మిక మార్గాన్ని తెలిసేలా కిష్టాపురం గ్రామ యూత్ ఆలోచించి భజన సాంప్రదాయాన్ని ఉట్టిపడేలా కిష్టాపురం నిర్వహించారు.

## ఐలమ్మకు గౌరవం దక్కడం అభినందనీయం
### - రజక నాయకులు ఆవులమంద వెంకటేష్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** కోఠిలోని మహిళా యూనివర్సిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం శుభ సూచికమని... ఐలమ్మకు గౌరవం దక్కడం అభినందనీయమని రజక నాయకుడు.. చొక్కంపేట గ్రామానికి చెందిన ఆవులమంద వెంకటేష్ బుధవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ మనుమరాలు శ్వేతను మహిళా కమిషన్ సభ్యురాలిగా నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని.. ఐలమ్మ కుటుంబ సభ్యులను ప్రభుత్వంలో భాగస్వాములుగా ఉండాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావించడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇలాంటి వీర వనితను రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుర్తించడం అభినందనీయమని రజక నాయకులు ఆవులమంద వెంకటేష్ హర్షం వ్యక్తం చేశారు.

## ఏపీజీవీబీ బ్యాంక్ ప్యానల్ అడ్వకేట్‌గా రఘువీర్ యాదవ్ నియామకం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లాలో గత 33 సంవత్సరాలుగా న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న జీ రఘువీరా అడ్వకేట్ ని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికారం వికాస్ బ్యాంక్ వారు తమ బ్యాంకు సేవల కొరకు ప్యానల్ అడ్వకేటుగా నియమించుకున్నారు. అట్టి నియామక పత్రాన్ని బుధవారం మహబూబ్‌నగర్ పట్టణంలో రీజనల్ మేనేజర్ ఆఫీస్‌లో ఆర్ఎం రవి కిషోర్ రెడ్డి చేతుల మీద అపాయింట్మెంట్ ఆర్డర్ ను తీసుకున్నారు. ఇప్పటికే వివిధ బ్యాంకులపైన అడ్వకేట్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వాళ్లకు సేవలందిస్తున్నారు.

## కొన్నూరు విద్యార్థుల ప్రతిభ



**మదనాపురం, మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించారు. కొన్నూర్ హై స్కూల్ విద్యార్థినీలు వాలీబాల్ లో మొదటి స్థానంలో నిలిచారు. విద్యార్థినీలు చక్కటి ప్రదర్శన కనబరిచి మండల స్థాయి లో మొదటి బహుమతి సాధించినందుకు మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ , కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, ఉపాధ్యక్షులు వడ్డే కృష్ణ, ఫ్రెండ్స్ యువజన సంఘం గేమ్స్ సెక్రెటరీ కాకి మహేష్, ఉపాధ్యాయులు సురేష్, ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుడు వెంకటయ్య కుటుంబాన్ని ఆదుకోవాలి
### - తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** విద్యుత్‌షాక్‌తో కిందపడి తీవ్ర గాయాలయ పాలైన మిడ్జిల్ మండలం మల్లాపూర్ గ్రామపంచాయతీ కార్మికుడు కొప్పుల వెంకటయ్యను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎన్ కురుమూర్తి వెంకటేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈనెల పదవ తేది న వీధిలైట్లు వేస్తుండగా కరెంట్ షాక్‌తో స్తంభం పైనుంచి కింద పడి తీవ్ర గాయాలతో జిల్లా కేంద్రంలోని ఎస్వీఎస్ ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను బుధవారం వారు పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిపిఓ తక్షణమే స్పందించి విషయం కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లలని, వెంకటయ్య చికిత్సకు అవసరమైన ఖర్చులను ప్రభుత్వమే భరించాలని,5 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుడు వెంకటయ్య ను పరామర్శించిన వారిలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాజ్ కుమార్ ,డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ యాదవ్‌ఉన్నారు.

## ఎస్ఐని సన్మానించిన మండల కాంగ్రెస్ నేతలు
### - శాంతిభద్రతలు కాపాడి అక్రమ దందాలను అరికట్టాలని విజ్ఞప్తి



**పెద్దమందడి, మేజర్ న్యూస్ :** పెద్దమందడి ఎస్ఐ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన యుగంధర్ రెడ్డిని బుధవారం పెద్దమందడి కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐతో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని పెద్దమందడి లో ఎలాంటి అక్రమ దందాలు కొనసాగకుండా మండల ప్రతిష్టను పెంచాలని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిద్దామని వారు ఎస్ఐకి విజ్ఞప్తి చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొత్తకాపు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, నాయకులు సత్యారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, గట్టు యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, బాలస్వామి నాయుడు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**మక్తల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన మహిళలు బాలల హక్కుల అంశాలపై జిల్లా మహిళా సాధికారత కేంద్రం డి.హెచ్.ఈ.డబ్ల్యూ అనిత,రేణుక మాట్లాడుతూ...ప్రతి మహిళా అన్ని రంగాలలో ముందుండాలని, బడి మాని ఇంటి దగ్గర ఉండే వారికి, దూర విద్య ద్వారా ఆడపిల్లలకు 10వ తరగతి 12వ తరగతి కొరకు అడ్మిషన్లు ప్రారంభమయ్యావని మహిళలు అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని,తమ హక్కులు తెలుసుకోవాలని, సమాజంలో జరుగుతున్న హింసలను ధైర్యంగా ఎదుర్కోవాలని. బాల్య వివాహాలు చేసుకోవడం చట్టరిత్యా నేరమని అలాగే సమాజంలో ఉన్న ప్రతి మహిళ అభివృద్ధికి విద్యనే మొదటి సోపానమని అనిత,రేణుక అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సవిత, ఉపాధ్యాయులు అనిల్ రెడ్డి, రవీందర్ రెడ్డి ,వరలక్ష్మి ఉన్నారు.

## రేవల్లి కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని సందర్శించిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ



**రేవల్లి మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలో ఉన్న సిహెచ్సి సెంటర్‌ని ధర్మ సమాజ్‌పార్టీ జిల్లా అధ్యక్షుడు వీరపాగ రామకృష్ణ బుధవారం నాడు సందర్శించారు. ఆయన డా. పవన్ కుమార్ తో కలిసి ఆసుపత్రిలో ఉన్న వైద్య సిబ్బంది, ల్యాబ్ టెక్నీషియన్ సిబ్బంది, మందులు, టెస్ట్ రిపోర్టుల అన్నింటి సమాచారాన్ని తెలుసుకున్నారు, ఆసుపత్రికి వచ్చిన పలు గ్రామాల ప్రజలతో మమేకమై వారి వివరాలు తెలుసుకుని వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించడం జరిగింది. ఆస్పత్రి ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని, భవనాలను ఉపయోగించుకోలేని ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అలాగే ఆసుపత్రిలో నియమించిన ఆయాలకు ఆరు నెలలుగా జీతాలు ఇవ్వని వెంకటయ్య ఏజెన్సీని రద్దు చేయాల్సిందిగా ధర్మ సమాజ్ పార్టీ డిమాండ్ చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ల స్వామి మండల నాయకులు బాలకృష్ణ, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం : ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



**పాలమూరు మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అన్నారు. ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద బీఎస్పీ అధినేత్రి మాయావతి ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేష్ యాదవ్,కేంద్రమంత్రి పాశ్వాన్ నిర్వహిస్తున్న ధర్నా సభకు మద్దతుగా ఆ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టరేట్ ముందు నిరసన తెలిపారు. ఆగస్టు ఒకటవ తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలలో చేసుకోవచ్చని ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 విరుద్ధమన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా దళితులను విడదీసే కుట్రని వారు అన్నారు. సుప్రీంకోర్టు తీర్పుని పునః పరిశీలించాలని కోరుతూ కలెక్టరేట్ ఏవో వినతిపత్రం ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు మూలే కేశవులు, కానుగడ్డ యాదయ్య,మంత్రి చెన్నకేశవులు,కంచిమి గోపాల్, బ్యాగరిశ్రీనివాసులు,గోకం చెన్నయ్య పాల్గొన్నారు.

## రామచంద్రయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన మేఘా రెడ్డి



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** బుధవారం రోజు శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన జమ్మన్నగారి రామచంద్రయ్య ఈరోజు తెల్లవారుజామున మరణించడం జరిగింది. ఇట్టి విషయము మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి కి తెలుపగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి వెంట శ్రీరంగాపూర్ మండల జెడ్పిటిసి మరియు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు, మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈ కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, కాంగ్రెస్ నాయకులు ఎండి వహీద్, ఎండి జావిద్, బి రమేష్, ఎక్స్ ఎంపిటిసి వెంకటయ్య నాయుడు, డాకియా వెంకటేష్ నాయక్, రాజా గౌడ్ మరియు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మొసలిని స్వాధీనం చేసుకుంటాం : ఫారెస్ట్ ఆఫీసర్ రాణి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** మొసలి సంచారిస్తున్న ఆనవాళ్ళను గుర్తించమని త్వరలో మొసలిని స్వాధీనం చేసుకుంటామని ఫారెస్ట్ ఆఫీసర్ రాణి అన్నారు. మండలంలోని కల్వరాల సమీపంలోని బాల్ రెడ్డి కుంట పరిసరాలలోని పంట పొలాలలో మొసలి సంచరించాడాన్ని రైతులు కాంగ్రెస్ యువ నాయకుడు కల్వరాల నరసింహ దృష్టికి తెచ్చారు. వెంటనే ఆయన వనపర్తి డిఫ్ఓ నవీన్ రెడ్డికి ఫోన్ ద్వారా తెలిపారు. డిఫ్ఓ ఆదేశాల మేరకు బుధవారం ఫారెస్ట్ ఆఫీసర్ రాణి బాలిరెడ్డి కుంట ప్రదేశాన్ని సందర్శించి కుంటలో నీరు ఎక్కువగా ఉందని మొసలి సంచారిస్తున్న ప్రదేశంలో రాత్రి సమయంలో జాగ్రత్తగా రైతులు వెళ్లాలని సూచించారు.

## ఇరిగేషన్ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే



**అచ్చంపేట మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధ వారం ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన పాక్షికంగా దెబ్బతిన్న బ్రిడ్జిలు కల్వర్టులను త్వరగా పూర్తి చేయాలని కేఎల్ఐ కెనాల్ పొడగింపు పనులకు సంబంధించి ప్రణాళికలో సిద్ధం చేయుట అవసరమైన బ్రిడ్జి నిర్మాణం పనులు చేయుట, అక్కారం గ్రామ సమీపంలో మినీ లిఫ్టు చెక్ డాం ప్రణాళికలు తయారు చేయుట, రసూల్ చెరువుకు పూర్తిస్థాయిలో మరమ్మతులు త్వరగా చేపట్టుట,ఇప్పలపల్లి సమీపం గున్నపెంట సాగర్ బ్యాక్‌వాటర్‌తో ఇప్పలపల్లి మారేడు ఉడిమిళ్ళ మద్దిమడుగు సాగునీరు అందించుటకై లిఫ్ట్ కొరకై ప్రతిపాదనలు సిద్ధం చేయుట గురించి అధికారులతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు డీఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తులు చేయిస్తాం : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్డు ను వెంటనే మరమ్మతులు చేయిస్తామని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లికల్ ప్రధాన రహదారి వర్షాలకు దెబ్బ తినడంతో స్థానిక నాయకులు, మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు, సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు, నిత్యం ఈ రహదారిపై వెళ్లే ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు చేపట్టాలని సూచించారు, ఆయన వెంట మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, కమిషనర్ షేక్ మహమ్మద్, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి, పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కౌన్సిలర్లు ఎజస్, గోరటి శ్రీనివాసులు, బాలు నాయక్, నాయకులు రామిరెడ్డి, హనుమ నాయక్, సంతు యాదవ్, రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, నవీన్ ఉన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** తాడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. సాదారణ తనిఖీ లో బాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి కూడా అక్కడే ఉండటంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న సమస్యలను, సిబ్బంది కొరతను,మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యులు సిబ్బంది నిత్యం అందుబాటులో ఉండాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి తడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సాదారణ తనిఖీ లో బాగంగా తనిఖి చేసి అందుబాటులో ఉన్న మందుల వివరాలను, వాక్సిన్ నిల్వల రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా రవి కుమార్ నాయక్,స్థానిక వైద్య అధికారి సంతోష్ అభిరామ్, జిల్లా జిల్లా వాక్సిన్ స్టోర్ మేనేజర్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నోనిపల్లె రిజర్వాయర్‌ను సందర్శించిన ఎమ్మెల్యే విజయుడు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని చిన్నోని పల్లె రిజర్వాయర్ సందర్శించిన ఎమ్మెల్యే విజయుడు మొన్న కురిసిన వర్షాలకు చిన్నోని పల్లె రిజర్వేర్ పూర్తికాకముందే వర్షపు నీటి ద్వారా పూర్తిగా నిండిపోయింది ఇంకా 150 మీటర్లు నాలుగు అడుగులు మీరా కరకట్ట నిర్మించవలసిందిగా వర్షపు నీరు నిండిపోవడం ద్వారా కరకట్ట తెగిపోతే లింగాపురం ఐజ మండలం కొత్తపల్లి టీటీ దొడ్డి గ్రామ రైతుల పంట పొలాలు నీట మునిగిపోతాయి అని మొన్న ఎమ్మెల్సీ ఎమ్మెల్యే కలెక్టర్ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి రైతులకు ఇబ్బంది కలగకుండా చేయాలని కోరారు . బుధవారం రోజు ఆ పనులు ఎక్కడ వరకు జరిగాయి అని పరిశీలించి మళ్లీ ఒకసారి కలెక్టర్ తో మరియు ఇరిగేషన్ ఎస్ ఈ మరియు ఈ ఈ తో మాట్లాడి పనులను త్వరితగతిగా పూర్తి చేయాలని కోరారు. చిన్నంపల్లి రిజర్వాయర్ నుండి 99 /100 ప్యాకేజ్ కింద ఆర్డిఎస్ కెనాల్ కు సింధనూరు దగ్గర కలిసే ఆర్డీఎస్ కెనాల్ కు లింక్ కాలు ద్వారా ఆరు కిలోమీటర్ల మేర లింకు కెనాల్ కొరకు గతంలో ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ఆర్డిఎస్ కెనాల్ కు లింకు కలపాలని కోరగా దానిపై కూడా ఇంతకుముందుప్రతిపాదన పంపించామని దానిపై కూడా కలెక్టర్ తో మాట్లాడడం జరిగిందని అన్నారు. చిన్నోనిపల్లి రిజర్వాయర్ 1.5 టిఎంసి దీని ద్వారా ఆర్డీఎస్ కెనాల్ కులింకు కలపడం ద్వారా ఒకవేళ కర్ణాటక నుండి ఆర్డీఎస్ కు నీరు రాకపోతే చిన్నోనిపల్లి రిజర్వాయర్ ద్వారా ఆర్డీఎస్ కు వాటర్ విడుదల చేసుకోవడానికి ఆస్కారం ఉంటుందని ఈ ఆరు కిలోమీటర్ల లింకు కాలువకు కలపాలని అలంపూర్ ప్రజలు విజ్ఞప్తి చేశారు. మొన్న కురిసిన వర్షాలకు తెగిపోయిన వాగులు వంకలను చూసి వాటికి సంబంధించిన అధికారులతో మాట్లాడమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చిన్న హనుమంతు,సంకాపురం రాముడు,ఉమేష్ గౌడ్,రంగారెడ్డి,నాగేశ్వర్ రెడ్డి,భూ%శీ%పురం నరసింహారెడ్డి,టీటీ దొడ్డి ఎద్దుల రాముడు,సింగిల్ విండో డైరెక్టర్ హుస్సేన్,మేడికొండ మాజీ సర్పంచ్ వెంకటేష్,కురువపల్లయ్య,తిప్పన్న,నక్క నరేష్,తిరుమలేష్,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## భోజనశాల అపరిశుభ్రం - ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే డా. రాజేష్ రెడ్డి





**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలకపల్లి మండలం సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేయగా భోజనశాల అపరిశుభ్రంగా ఉండడం తో అక్కడ ఉన్న అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాణ్యతలేని కూరగాయలు వండడం ద్వారా విద్యార్థులకు అనారోగ్య బారిన పడతారని అన్నారు. కాంట్రాక్టర్ పై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉపాధ్యాయులపై ఉండాలని తెలిపారు. విద్యాశాఖను పటిష్టం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా తరగతి గదిని సందర్శించి విద్యార్థులని నేరుగా కలిసి వారి బాగోగులు తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

### - జోగులాంబ గద్వాల జిల్లా డీఈఓ రవీందర్



**ఎర్రవల్లి మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాల బెటాలియన్ సాయుధ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలను బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా డీఈవో రవీందర్ పరిశీలించారు ఉదయం ప్రార్థన సమయానికే పాఠశాలకి చేరుకొని అనంతరం పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని తెలుసుకున్నారు వందకు వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాలని అన్నారు విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను భోజనం అందించాలి

### - అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**ఐజ మేజర్ న్యూస్:** ఐజ.మండలంలోని టీటీ దొడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే విజయుడు అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు. పాఠశాల లోని ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను ఎమ్మెల్యే విజయుడు పరీక్షించారు. అనంతరం ఎమ్మెల్యే ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ,విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనం విద్యార్థులకు అందించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఎమ్మెల్యే విజయుడు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం పాల్గొని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757